# అధ్యాయము -1

# మహిళా సాధికారత



## అభ్యసన లక్ష్యాలు

- ❖ సామాజిక, లైంగిక దృక్పథాలను గురించి తెలుసుకొనుట.
- ❖ సమాజంలో స్త్రీల యొక్క ఆచరణాత్మక పాత్రను అర్థము చేసుకొనుట.
- ❖ మహిళా విద్య యొక్క ఆవశ్యకతను గ్రహించుట.
- ❖ ఆర్థిక అభివృద్ధిలో మహిళల యొక్క ఆచరణాత్మక పాత్రను అర్థం చేసుకొనుట.
- ❖ మహిళా హక్కులు అనే భావనను అర్థం చేసుకొనుట.

Q1L2N6

### పరిచయము

"మహిళలను శక్తివంతులుగా రూపొందించుట మాత్రమే స్త్రీ వాదం కాదు. మహిళలు జన్మతః బలవంతులే మహిళల శక్తిని ప్రపంచం గుర్తించునట్లు చేయుటయే స్త్రీవాదము".

"లింగ సమానత్వం కొరకు చేసిన స్త్రీల పోరాట గాథలు ఏ స్త్రీ వాదికో లేదా ఏ సంస్థకో చెందినవి కావు. అవి స్త్రీల హక్కుల కొరకు పోరాడుతున్న వారందరి కృషి ఫలితము".

"ఒక పురుషునికి అందించు విద్య అతనికి మాత్రమే ఉపయోగపడుతుంది, కాని ఒక స్త్రీకి అందించే విద్య, ఒక తరమును విద్యావంతులుగా చేస్తుంది".

"స్త్రీలను అబలలుగా వర్ణించడం సహేతుకం కాదు, ఇది స్త్రీలకు పురుషులు చేస్తున్న తీరని అన్యాయం" – మహాత్మాగాంధీ.

మహిళా సాధికారత, స్వావలంబన, మహిళల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధి మరియు హోదా అనునవి అత్యంత ప్రాముఖ్యమైన అంశాలు. సుస్థిర అభివృద్ధికి ఇవి ప్రాతిపదిక అంశాలు కూడా భారతదేశం సుస్థిరత్వ అభివృద్ధి సాధించాలంటే మహిళా సాధికారత మరియు లింగ సమానత్వం అత్యంత అవసరం.

### లింగము – సామాజిక దృక్పథం

**సామాజిక**
**లైంగిక శాస్త్రము**

'పురుషత్వం' మరియు 'స్త్రీత్వం' మధ్యగల భేదాలు, వాటిని గురించిన సామాజిక అవగాహన, సామాజిక ప్రభావాలను గురించి అధ్యయనం చేయు శాస్త్రం



సామాజిక శాస్త్రము నందు లింగము మరియు లింగత్వం మధ్యగల వ్యత్యాసాలను మనం గుర్తింప వీలగును. సామాజిక వ్యక్తులను స్త్రీ లేదా పురుషుడు అని గుర్తించడానికి ఇవి తోడ్పడుతాయి. జీవ లక్షణములను లింగం అని అంటారు. స్త్రీ, పురుషుల గురించి చర్చించు సందర్భములో మనం తరచుగా లింగం గురించి మాట్లాడుకొంటాము. జీవశాస్త్ర భావనలైన లింగము, లింగత్వము(లైంగికత్వం) అను అంశాలు సాంఘిక అవగాహన విధానముపై ఆధారపడి ఉంటాయి.

లింగత్వము, శారీరక లక్షణాలపై ఆధారపడి ఉండవచ్చు లేదా లేకపోవచ్చు. ప్రత్యేకించి ఒక సమాజము లింగత్వమును గుర్తించెడి విధానాలు, స్త్రీ, పురుషుల ప్రవర్తనకు ఆపాదించెడి అర్థాలు, వ్యక్తులు తమను తాము స్త్రీగా లేదా పురుషునిగా లేదా ఇతర లింగమునకు చెందిన వారిగా తీర్చిదిద్దుకొనే విధానం వంటి అంశాల ఆధారంగా లింగత్వమును నిర్ధారించవచ్చును. ఒక వ్యక్తి యొక్క అభిరుచులు, భావనలు మరియు ప్రవర్తన కార్యకలాపాలు వంటివి కూడా లింగత్వమును ఆపాదించును.

**మహిళా సాధికారత ఆవశ్యక కారకాలు :**

1. **విద్య** – ఒక వ్యక్తి విశాల దృక్పథము, సరియైన ఆలోచన కలిగి, ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడానికి విద్య తోడ్పడును.
2. **లింగ వివక్ష** – లింగ బేధములు, లింగ వివక్షను పాటించెడి ఏ సమాజమైనా, ఎప్పటికీ అభివృద్ధి పొందజాలదు.
3. **సాంఘిక వివక్ష** – కులం, మతం, జననం ఆధారంగా వివక్ష చూపడం అభివృద్ధికి ఆటంకము కలిగించును.

పురుషత్వం (పురుషులను గురించిన సామాజిక దృక్పథం), స్త్రీత్వం (స్త్రీలను గురించిన సామాజిక దృక్కోణం) మధ్య గల సాంఘిక అవగాహన మరియు సంవేదనలపై సమాజము చూపే ప్రభావములను "సామాజిక లైంగిక శాస్త్రము" వివరించుచున్నది. లింగ ప్రాతిపదికగా కలిగిన సామాజిక గుర్తింపు మరియు సాంఘిక ప్రవర్తనలను సమాజం ప్రభావితం చేయు విధానం గురించి ఈ శాస్త్రము విశ్లేషించుచున్నది.

## మహిళా విద్య



మహిళలు విద్యాజ్ఞానం, నైపుణ్యాలు ఆత్మవిశ్వాసమును కలిగి, సాంఘిక అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి, 'విద్య' ఒక గొప్ప సాధనంగా తోడ్పడును. ప్రపంచ మానవ హక్కుల ప్రకటనలో, "మానవులందరికీ సమాన విద్య హక్కు కలదు" అని ప్రకటింపబడెను.

ప్రపంచ దేశాల సుస్థిరత మరియు ప్రగతి, మహిళా అభివృద్ధిపై ఆధారపడి ఉంది. అమెరికా దేశపు మాజీ అధ్యక్షుడైన బరాక్ ఒబామా, 2012 వ సంవత్సరం ఐక్యరాజ్య సమితి సాధారణ సభ సమావేశంలో ప్రసంగిస్తూ, "భవిష్యత్తు ప్రపంచము స్త్రీలను అణగార్చెడి పురుషులది కాదు, మన కుమారుల వలె బడికి వెళ్తూ, నూతన ప్రపంచాన్ని రూపొందించాలనెడి తమ కలలను సాకారం చేసుకోవడానికి వేచిచూస్తున్న మన కుమార్తెలదే భావి ప్రపంచం" అని తెలిపెను.



7th Std - Social Science Term III Civics Uni 1 EM.indd 198 09-01-2020 16:09:30

అక్షరాస్యులు అయిన తల్లులు తమ సంతతిని విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి, కుటుంబానికి ఆలంబనగా ఉండటానికి 'మహిళా విద్య' తోడ్పడును. బాలికలు విద్య ద్వారా జ్ఞాన సముపార్జన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక హోదాను సాధించుటకు, సాంఘిక పరస్పర సంబంధాలు మరియు స్వావలంబన కలిగి జీవించడానికి మహిళలకు విద్య అత్యంత అవసరం.

### మహిళా విద్య అనూహ్యమైన ముఖ్యత్వం

1. **అక్షరాస్యత పెరుగుదల:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిరక్షరాస్యుల్లో మహిళలు 63 శాతం ఉన్నారు. అందరికీ విద్య ఫలాలు సమానంగా లభించినచో అక్షరాస్యత శాతం పెరుగుదల చెంది, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించును.
2. **మానవ అక్రమ రవాణా:** మానవ అక్రమ రవాణాపై పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి యొక్క అనుబంధ సంస్థ నివేదిక ప్రకారం, నిరక్షరాస్యత మరియు పేదరికం వలన మహిళలు అధిక సంఖ్యలో అక్రమ రవాణాకు గురికాబడి హింసను అనుభవిస్తున్నారు. బాలికలకు విద్యాజ్ఞానం, నైపుణ్యాభివృద్ధిని అందించడం ద్వారా మానవ అక్రమ రవాణాను అరికట్టుటకు వీలగును.
3. **రాజకీయ ప్రాతినిధ్యం:** ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఓటు వేయడానికి మాత్రమే పరిమితం చేయబడి, రాజకీయ ప్రాతినిధ్యం నుండి దూరంగా ఉంచబడుతున్నారు. ఐక్యరాజ్య సమితి మహిళా కార్యకలాపాలు (నాయకత్వం, భాగస్వామ్యం) ప్రకారం వీరికి విద్య, నైపుణ్య శిక్షణ మరియు సంపూర్ణ సాధికారత అందించడం ద్వారా ఇలాంటి అంతరాలను తొలగించవచ్చును.
4. **సంతాన వృద్ధి:** ఐక్యరాజ్యసమితి బాలిక విద్య కార్యక్రమం వలన అక్షరాస్యత కలిగిన తల్లులు తమ బిడ్డలకు తొలి గురువులుగా ఉండి బాలికా విద్య అభివృద్ధికి తోడ్పడుతున్నారు.



5. **బాల్య వివాహాలు:** ఐక్యరాజ్య జనాభా ద్రవ్య సంస్థ నివేదిక ప్రకారం, అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి ముగ్గురు బాలికలలో ఒక బాలికకు 18 సంవత్సరాలు నిండకముందే వివాహం జరుగుతున్నది. ఇలాంటి ప్రాంతాల్లోని బాలికలకు ఏడు సంవత్సరాల కంటే ఎక్కువగా విద్యను అందించడం ద్వారా ఈ సమస్యను అధిగమించేందుకు వీలగును.
6. **ఆర్థిక స్వావలంబన:** విద్య మహిళల యొక్క ఆర్థిక సంపాదనా దక్షతను పెంపొందించ గలదు. యునెస్కో ప్రకారం, ఒక సంవత్సరం పొందిన ప్రాథమికవిద్య, ఒక మహిళ యొక్క వేతనములో 20 శాతం అభివృద్ధిని కలుగజేయుచున్నది.
7. **స్థూల జాతీయ ఉత్పత్తి పెరుగుదల:** బాల బాలికలందరూ సమాన విద్యావకాశాలు పొందటం వలన స్థూల జాతీయ ఉత్పత్తి అభివృద్ధి అగును. 10 శాతం మంది బాలికలు విద్యను పొందడం వలన, దాదాపు మూడు శాతం స్థూల జాతీయోత్పత్తి పెరుగును.
8. **పేదరికం తగ్గుదల:** మహిళలకు సమాన హక్కులు, సమాన విద్యావకాశాలు లభించిన పక్షంలో వారు ఆర్థిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనగలరు. మహిళల ఉపాధి సామర్థ్యం పెరగడం ద్వారా పేదరికం తగ్గుముఖం పట్టును.



7th Std - Social Science Term III Civics Uni 1 EM.indd 199 09-01-2020 16:09:30

సాంఘిక కట్టుబాట్లను అధిగమించి తొలి బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన తొలి మహిళ, సావిత్రిబాయి పూలే. మహిళా విద్యను ప్రవేశపెట్టిన ఘనత జ్యోతిరావుపూలేకు దక్కుతుంది. ఇతడు తన భార్య అయిన సావిత్రిబాయి పూలేతో కలిసి 1848 వ సం॥లో మొట్టమొదటి బాలికా పాఠశాలను ప్రారంభించెను.


సావిత్రిబాయి పూలే

**ప్రపంచ తొలి మహిళలు**

| తొలి మహిళ | పేరు | దేశం |
|---|---|---|
| ప్రధానమంత్రి | సిరిమావో బండారు నాయకే | శ్రీలంక |
| అంతరిక్ష సాహసి | వాలెంటినా తెరిష్కోవా | సోవియట్ యూనియన్ |
| ఎవరెస్ట్ శిఖర అధిరోహణం | జంకో తబె | జపాన్ |
| ఒలింపిక్ స్వర్ణ పతక విజేత | చార్లెట్ కూపర్ | ఇంగ్లాండ్ |

| భారతదేశంలో తొలి మహిళలు |
|---|
| 1916 వ సం॥ పూణేలో తొలి మహిళా విశ్వవిద్యాలయం (SNDT) స్థాపించిన మహిళ 'మహర్షి కార్వే'. |
| యూనియన్ క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన తొలి మహిళ – విజయలక్ష్మీ పండిట్. |
| యూనియన్ విదేశాంగ మంత్రి పదవి చేపట్టిన తొలి మహిళ – సుష్మాస్వరాజ్ 2014. |
| తొలి పిన్న వయస్కురాలైన మహిళా మంత్రి – సుష్మాస్వరాజ్ (25 సంవత్సరాల వయసులో హర్యానా కేబినెట్ మంత్రిగా నియామకం.) |
| స్వతంత్ర భారతదేశపు యూనియన్ ప్రదేశాలకు తొలి మహిళా గవర్నర్ –సరోజినీ నాయుడు. |
| ఐక్యరాజ్యసమితి సాధారణ సభకు అధ్యక్షురాలిగా పని చేసిన తొలి మహిళ విజయలక్ష్మీపండిట్ (1953) |
| భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి – శ్రీమతి ఇందిరాగాంధీ (1966) |
| భారతదేశ తొలి మహిళ IPS – కిరణ్ బేడీ (1972) |
| నోబుల్ శాంతి బహుమతి పొందిన తొలి మహిళ – మదర్ తెరిసా (1979) |
| ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన తొలి భారతీయ వనిత బచేంద్రీపాల్ (1984) |
| బుకర్ ప్రైజ్ పొందిన తొలి భారతీయ మహిళ – అరుంధతీరాయ్ (1997) |
| భారతదేశపు తొలి మహిళా రాష్ట్రపతి – శ్రీమతి ప్రతిభా పాటిల్ (2007) |
| లోక్‌సభ తొలి మహిళా సభాపతి – మీరా కుమార్ (2009) |
| సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి – శ్రీమతి మేరా సాహెబ్ ఫాతిమా బీబీ |
| భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలు – డాక్టర్ అనిబిసెంట్ |
| భారతదేశములో తొలి మహిళా ముఖ్యమంత్రి – సుచేత కృపలానీ |
| తొలి మహిళా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ – కాంచన్ చౌదరి భట్టాచార్య |
| భారతదేశపు తొలి మహిళా రక్షణ మంత్రి – శ్రీమతి నిర్మలా సీతారామన్ |
| భారతదేశపు తొలి మహిళా ఆర్థిక మంత్రి – శ్రీమతి నిర్మలా సీతారామన్ |



7th Std - Social Science Term III Civics Uni 1 EM.indd 200 09-01-2020 16:09:30

### మహిళల అక్షరాస్యత తక్కువగా ఉండడానికి కారణాలు

1. లింగ అసమానతలు
2. సాంఘిక వివక్ష మరియు ఆర్థిక దోపిడి
3. ఇంటి పనులలో బాలికల నియామకం
4. పాఠశాలల్లో బాలికల చేరిక తక్కువగా నమోదగుట
5. తక్కువ ధారణ రేటు, అధిక డ్రాపవుట్లు (మధ్యంతర నిలకడ)

### భారతదేశంలో స్త్రీ పురుషుల అక్షరాస్యత రేటు: 1951-2011

| జనగణన సంవత్సరం | అక్షరాస్యత సరాసరి | పురుషులు | స్త్రీలు | స్త్రీ పురుషుల అక్షరాస్యత అంతరం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1951 | 18.33 | 27.16 | 8.86 | 18.30 |
| 1961 | 28.3 | 40.4 | 15.35 | 25.05 |
| 1971 | 34.45 | 45.96 | 21.97 | 23.98 |
| 1981 | 43.57 | 56.38 | 29.76 | 26.62 |
| 1991 | 52.21 | 64.13 | 39.29 | 24.84 |
| 2001 | 64.83 | 75.26 | 53.67 | 21.59 |
| 2011 | 74.04 | 82.14 | 65.46 | 16.68 |

### ఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్ర

సమాజంలో మహిళా ఆర్థిక సాధికారతకు ముఖ్యత్వం కల్పించడం అనివార్యము. మహిళా హక్కులు మరియు మహిళా అభివృద్ధి యందలి ప్రధాన ఆచరణాత్మక అవరోధం మహిళా సాధికారతయే. మనదేశం సుస్థిర అభివృద్ధి సాధించాలంటే సమాజములో మహిళా సాధికారత మరియు లింగ సమానత్వం ఖచ్చితంగా సాధించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

F5P8F7

### మహిళా సాధికారత వలన కలిగే ప్రయోజనాలు

1. మహిళా హక్కులు మరియు లింగ సమానత్వాన్ని గ్రహించడానికి ప్రధాన కేంద్రబిందువు మహిళా సాధికారతయే.
2. ఆర్థిక రంగంలో మహిళా సాధికారత, ప్రపంచ సమాజంలో లింగ అసమానత్వ అంతరాలను తొలగించుట ద్వారా సుస్థిర అభివృద్ధికి దోహదపడుననుట ప్రధాన చర్చనీయాంశము.
3. మహిళల ఉపాధి వలన ఆర్థిక రంగాలు అభివృద్ధి చెందును.
4. బాలికా విద్య మరియు మహిళా విద్య తోడ్పాటు ద్వారా మహిళల ఆర్థిక సాధికారత మరియు ప్రగతిశీల ఆర్థిక అభివృద్ధిని పొందగలరు.
5. ముగ్గురు లేదా అంత కంటే ఎక్కువ మంది మహిళలు ప్రధాన పదవులను అలంకరించి ఉన్న కంపెనీలు, వ్యాపార సంస్థలు అన్ని రంగాలలోను ముందంజ వేయగలవు.

### మహిళా ఆర్థిక సాధికారత ఆవశ్యకత:

1. లింగ అసమానత ఆర్థికంగా అభివృద్ధి చెందిన, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలందలి స్త్రీలపై ప్రభావాన్ని చూపును.
2. ప్రపంచవ్యాప్తంగా, పురుషుల కంటే అతి తక్కువ పరిమాణంలో స్త్రీలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారు.
3. మహిళలు, పురుషుల కంటే అతి తక్కువ శాతంలో ఉపాధిని పొందియున్నారు.
4. అనియత మరియు అపాయకరమైన పనులయందు స్త్రీల శాతం ఎక్కువగా ఉంది.
5. ప్రపంచవ్యాప్తంగా పురుషులకంటే స్త్రీలకు తక్కువ వేతనం ఇవ్వబడుతుంది..
6. గృహ సంరక్షణ మరియు ఇంటి పనులకు మాత్రమే స్త్రీలు పరిమితం చేయబడుతున్నారు.
7. వేతన రహిత గృహ సంరక్షణ ఆవశ్యకరమే, అయినప్పటికీ అది వ్యవస్థీకృతం చేయబడలేదు.
8. ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా రాణించుటకు ప్రయత్నించెడి మహిళలకు సమాజంలో పలు అవరోధాలు మరియు తక్కువ ప్రోత్సాహం లభిస్తుంది.
9. బ్యాంకు ఖాతాలు నిర్వహించు మరియు ఆర్థిక సంస్థలను సంప్రదించు మహిళలు చాలా తక్కువ.
10. మహిళలకు నేటికి కూడా సరైన సామాజిక భద్రత లభించుట లేదు.
11. వయస్సు, ప్రదేశము, ఆర్థిక హోదాలతో నిమిత్తం లేకుండా ప్రపంచ స్త్రీలందరూ ఏదో ఒక సందర్భంలో, హింసకు మరియు సాంఘిక ఆకృత్యాలకు లోనవుతున్నారు.



7th Std - Social Science Term III Civics Uni 1 EM.indd 201 09-01-2020 16:09:30

భారతదేశం, భిన్నత్వంలో ఏకత్వమునకు పేరొందిన దేశం. అయితే భారతదేశ సమాజంలో స్త్రీలు, అల్ప సంఖ్యాక వర్గాలు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, శిశువులు, భూమిలేని రైతులు మొదలగు బలహీనవర్గాలకు సామాజిక అసమానతలు నిత్యకృత్యంగా ఉన్నాయి. వీరు చాలా కాలం నుండి ఆధిక్యతా వర్గాల నుండి సాంఘిక, ఆర్థిక, రాజకీయ దోపిడికి గురి అవుతున్నారు. పలు సమస్యలను ఎదుర్కొంటూ న్యాయం కోసం, హక్కుల సాధనకోసం పోరాటం సాగిస్తున్నారు.

## సారాంశము

మహిళా సాధికారత మరియు మహిళా సమస్యలు నేడు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. వ్యక్తిగత హక్కులు, సామాజిక సమానత్వం, రాజకీయ బలము మరియు ఆర్థిక స్వావలంబన అవకాశాలు వంటివి మహిళా సాధికారత యొక్క ప్రధాన అంశాలు. ప్రపంచ దేశాలన్నీ మహిళా సాధికారత కోసం నిబద్ధతతో కృషి చేస్తున్నాయి. ప్రపంచ జనాభాలో దాదాపు 50 శాతం ఉన్న మహిళలకు నిర్ణయాధికారం, ఆర్థిక స్వావలంబన లభించని పక్షంలో ప్రపంచ శాంతి మరియు సంపద అభివృద్ధి అసాధ్యం. కాబట్టి, మహిళలు అందరూ స్వతంత్రులుగా నిర్ణయాధికారం కలిగి జీవించడానికి కృషిచేయడం మనందరి ప్రధాన బాధ్యత.

| పదకోశము | | |
|---|---|---|
| 1. | పీడించుట | బలహీనులను అణగద్రొక్కుట / హింసించుట |
| 2. | మానవ అక్రమ రవాణా | మానవులను కొనడం మరియు అమ్మడం |
| 3. | విజయవంతంగా | లాభదాయకమైన |
| 4. | విధులు | కార్యకలాపాలు /పనులు |
| 5. | ధారణ | దక్కించుకొనుట |
| 6. | ఔత్సాహిక పారిశ్రామికవేత్త | వ్యాపారాన్ని ప్రారంభించిన వ్యక్తి |
| 7. | హింసించుట | ఎక్కువ ఒత్తిడి కలిగించటం |

## మూల్యాంకనము

### I. సరియైన జవాబును గుర్తించుము.

1. లింగ సమానత్వములో ప్రధానాంశము కానిది ఏది?
   అ) బలహీన ఆరోగ్య పరిస్థితి
   ఆ) పురుషులకు అధిక భద్రత
   ఇ) HIV/AIDS వ్యాప్తి చెందుట
   ఈ) స్త్రీల అల్ప అక్షరాస్యతా శాతం

2. లింగ అసమానత సమస్యకు సంబంధించిన అంశం
   అ) బాలికలు మరియు స్త్రీలు; ఇది మహిళల సమస్య
   ఆ) అన్ని సమాజాలు; మహిళలు మరియు పురుషులు
   ఇ) అభివృద్ధి చెందని దేశాలు
   ఈ) అభివృద్ధి చెందుతున్న దేశాలు

3. మహిళల సాంఘిక ఆర్థిక సాధికారతకు దోహదపడు ఒక యుక్తి.
   అ) వివక్షకు వ్యతిరేకంగా మహిళల పోరాటం.
   ఆ) మహిళలకు అధిక ఆర్థిక అవకాశాల కల్పన.
   ఇ) విద్యాభివృద్ధి అవకాశాలు.
   ఈ) పైన పేర్కొన్నవన్నియూ.

4. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బాలుర కంటే బాలికలు ఉన్నత విద్యను విరమించుకొనుచున్నారు, దీనికి కారణమేమి?
   అ) పాఠశాల రుసుములు అధికం; కావున బాలురు మాత్రమే పాఠశాలకు వెళుతున్నారు.
   ఆ) స్త్రీలు /బాలికలు ఇంటి వద్దనే ఉండాలని భావించడం.



7th Std - Social Science Term III Civics Uni 1 EM.indd 202 09-01-2020 16:09:30

ఇ) బాల్య వివాహం స్త్రీల స్వాతంత్ర్యాన్ని, వారు బయటకు వెళ్ళడాన్ని నిరోధిస్తున్నది.

ఈ) పైన పేర్కొన్నవన్నియూ.

## II. ఖాళీలను పూరింపుము.

1. భారతదేశములో మహిళా విద్యకు ఆద్యుడైన జ్యోతిరావుపూలే 1848 సంవత్సరం తన అర్ధాంగి అయిన __________ తో కలిసి తొలి బాలికా పాఠశాలను స్థాపించారు.
2. యూనియన్ విదేశాంగ మంత్రిగా నియమితులైన తొలి భారతీయ మహిళ __________
3. భారతదేశపు తొలి మహిళా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ __________
4. బుకర్ ప్రైజ్ గెలుపొందిన తొలి భారతీయ మహిళ __________

## III. జతపరుచుము

| | | |
|---|---|---|
| 1. | సిరిమావో బండారు నాయకే | ఇంగ్లాండు |
| 2. | వాలెంటినా తెరిస్కోవా | జపాను |
| 3. | జంకో తబెయ్ | శ్రీలంక |
| 4. | చార్లెట్ కూపర్ | సోవియట్ యూనియన్ |

## IV. క్రింది వాటిలో సరియైన కథనమును ఎన్నుకొనుము.

1. **కథనము :** ప్రస్తుతం మహిళలు అన్ని రకాల మానవతావాద కార్యకలాపాల యందు నిమగ్నం అవుతున్నారు.

**కారణము :** మహిళలు మరియు బాలికలు ఏదో ఒక సాంఘిక సంఘర్షణకు గురి చేయబడుతున్నారు.

అ) కథనము, కారణము రెండూ సరి; కథనానికి కారణము సరియైన వివరణ.

ఆ) కథనము, కారణము రెండూ సరి; అయితే కథనానికి కారణం సరైన వివరణ కాదు.

ఇ) కథనము సరి; కారణము సరికాదు.

ఈ) కథనము సరికాదు; కారణము సరి.

2. **కథనము :** మహిళలకు వ్యతిరేకంగా కులం, మతం, వయస్సు మరియు విద్య యందు వివక్ష కొనసాగుతున్నది.

**కారణము :** బాలిక శిశు హత్య, భ్రూణహత్య, వరకట్న హత్య, వైవాహిక హింస, శారీరక హింస, మహిళా శిశు దూషణం మొదలగునవి మహిళలు ఎదుర్కొనే గృహ హింస యొక్క వివిధ రూపాలు.

అ) కథనము, కారణము రెండూ సరి; కథనానికి కారణము సరియైన వివరణ.

ఆ) కథనము, కారణము రెండూ సరి; అయితే కథనానికి కారణం సరైన వివరణ కాదు.

ఇ) కథనము సరి; కారణము సరికాదు.

ఈ) కథనము సరికాదు; కారణము సరి.

## V. క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

1. సమాజములో మహిళల యొక్క వివిధ పాత్రలను వర్ణించుము.
2. లింగ సమానత్వం అంటే ఏమిటి?
3. 'మహిళా హక్కులు' నిర్వచనం తెలుపుము.
4. మహిళా సాధికారతకు ఆవశ్యక కారకాలేవి? వాటిని జాబితా చేయుము.
5. మహిళా విద్య యొక్క ముఖ్యత్వం గురించి ఒక వ్యాసం వ్రాయుము.

## VI. కార్యకలాపం

1. వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచిన తమిళనాడుకు చెందిన ఎవరేని పది మంది మహిళల చిత్రాలను సేకరించి ఒక సంపుటమును రూపొందించుము.



7th Std - Social Science Term III Civics Uni 1 EM.indd 203 09-01-2020 16:09:30

అధ్యాయము -2

# విపణి మరియు వినియోగదారుల భద్రత



## అభ్యసన లక్ష్యాలు

- విపణి అమరికలోని నాలుగు రకాలను గుర్తించుట.
- విపణి అమరిక రకాల మధ్య గల భేదాలను తెలుసుకొనుట.
- వినియోగదారుల భద్రత యొక్క ఆవశ్యకతను అర్థంచేసుకొనుట.
- వినియోగదారుల హక్కులను అర్థం చేసుకొనుట.

V8S1N6

## పరిచయము

సాధారణంగా మనం విపణి గురించి చర్చించేటప్పుడు అసంఖ్యాకమైన దుకాణాలు, రద్దీ పరిసరాలు, భారీ సంఖ్యలో వినియోగదారులు ఉన్నట్లుగా ఊహించుకొంటాము. ప్రజలు కిరాణా సరుకులు, దుస్తులు, విద్యుదుపకరణాలు మొదలగు వివిధ వస్తువులను విపణి (సంత, మార్కెట్టు) యందు కొనుగోలు చేస్తారు.

అదేవిధంగా, దుకాణాలు కూడా వివిధ రకాల వస్తువులను, సరకులను మరియు సేవలను విక్రయిస్తుంటాయి. సాంప్రదాయ రీతిలో విక్రయదారులు మరియు కొనుగోలుదారులు వస్తువులను మరియు సేవలను పరస్పరం పరివర్తన చేసుకొను స్థలమునే మనం 'విపణి' అంటున్నాము.

అయితే, ఆర్థికశాస్త్రపరంగా "విపణి" అంటే ఏమిటో తెలుసా? ఆర్థికశాస్త్రంలో విపణి అనునది ఒక స్థలమును సూచించుటలేదు. ఆర్థికశాస్త్రమునందు వస్తువిక్రయదారులు, కొనుగోలుదారులు పరస్పరం తమ వస్తువులు మరియు సేవలను పరివర్తన చేసుకొను ఆర్థిక కార్యకలాపాల (విక్రయించుట, కొనుట) వ్యవస్థ "విపణి" అనబడును. ఉదాహరణకు, పుస్తకాల విపణి అనగా పుస్తకాలను విక్రయించు మరియు కొనుగోలు చేయు కార్యకలాపము. ఇక్కడ భౌగోళిక ఉనికిని పేర్కొనవలసిన అవసరం లేదు.

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు, వస్తువులు, సేవలు మరియు సమాచారమును పరస్పరం పరివర్తన చేసుకొను వ్యవస్థను "విపణి" అని అంటారు. అదేలాగా, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది వ్యక్తులు కొనుగోలు మరియు విక్రయాలను నిర్వహించు స్థలము కూడా "విపణి" అనబడును. వస్తువినిమయ లావాదేవీలు (transaction) నిర్వహించు ఇద్దరిలో ఒకరిని విక్రయదారు అనియూ, మరొకరిని 'కొనుగోలుదారు' అని పిలుస్తారు. విక్రయదారు వస్తువులు మరియు సేవలను తగిన రొక్కం పుచ్చుకొని, కొనుగోలుదారునికి విక్రయిస్తాడు. ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో విక్రయదారులు, కొనుగోలుదారులు ఉండడం వలన విపణియందు పోటీతత్వం ఏర్పడును.



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 204 09-01-2020 16:02:30

## విపణి – లక్ష్యాలు

ఆర్థికశాస్త్రంలో 'విపణి' అను పదానికి 'సరకుల దుకాణం' లేదా 'సరకుల సమూహం' అని అర్థం. ఉదాహరణ: బియ్యం విపణి, దుస్తుల విపణి, ఎలక్ట్రానిక్ వస్తువుల విపణి (commodity) మొదలగునవి.



1. భౌతిక లేదా భౌగోళిక ఉనికి మాత్రమే 'విపణిని' సూచించుటలేదు. విశాలమైన ప్రాంగణములోని వస్తు సరఫరా శక్తులు మరియు వస్తువుల గిరాకీని (demand) కూడా సూచించును.
2. సరకుల విక్రయదారులు మరియు కొనుగోలుదారుల కలయిక వలన విపణి రూపొందుతున్నది. విక్రయదారులు మరియు కొనుగోలుదారుల మధ్య ఏర్పడునది వ్యాపార సంబంధాలు మాత్రమే.
3. విక్రయదారులు మరియు కొనుగోలుదారులు "విపణి" గూర్చిన వివరాలను తెలుసుకొని గిరాకీ గల ఉత్పత్తులు, వినియోగదారుల ఐచ్ఛికాలు, ప్రాధమ్యాలు, ఆధునిక పోకడలను గూర్చిన అవగాహన కలిగి ఉంటారు.
4. ఒక నిర్ణీత కాలంలో ముందస్తుగా నిర్ణయించిన ధరలు వస్తుసేవలకు వర్తిస్తాయి. ఆరోగ్యకర పోటీ ఉన్నప్పుడే ఇది సాధ్యమౌతుంది.

## విపణి – వర్గీకరణ

సాధారణంగా విపణిని రెండు ప్రధాన రకాలుగా వర్గీకరించవచ్చును. అవి: ఉత్పత్తి విపణి మరియు ఉత్పత్తి కారక విపణి (factor market). భూములు, మూలధన పెట్టుబడులు, శ్రామిక పెట్టుబడి మొదలగు ఉత్పత్తికారకాలను విక్రయించెడి మరియు కొనుగోలు చేయు విపణికి "ఉత్పత్తికారక విపణి" అని పేరు.




## I. భౌగోళిక ఉనికి ఆధారంగా విపణి రకాలు

**స్థానిక విపణి (Local Markets):** స్థానికంగా నివాసముంటున్న విక్రయదారులు మరియు కొనుగోలుదారులు కలిగియున్న విపణిని 'స్థానిక విపణి' అంటారు. ఈ విపణియందు స్థానికంగా లభించెడి నిత్యావసర వస్తువుల వ్యాపార లావాదేవీలు జరుగుతాయి. ఇవి ఇతర ప్రదేశాలకు రవాణా చేసినప్పుడు, ఎక్కువ ధరను పలుకుతాయి.

**ప్రాంతీయ విపణి (Regional Markets):** ఇది స్థానిక విపణి కంటే విస్తృతమైనది. జిల్లాలు లేదా చిన్న రాజ్యాల సమూహాల పరిధిలో జరుగునట్టి విపణికి 'ప్రాంతీయ విపణి' అని పేరు.

**జాతీయ / దేశీయ విపణి (National Market):** ఒక నిర్ణీత దేశంలో పరస్పర వ్యాపార పరివర్తనలు, లావాదేవీలు నిర్వహించబడు విపణి "జాతీయ విపణి" అనబడును. ఇక్కడ జాతీయ స్థాయిలో గిరాకీ కల్గిన వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తారు. ఈ విపణిలో దేశసరిహద్దులు దాటి వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతించుటలేదు.

**అంతర్జాతీయ విపణి (International Market) :** అంతర్జాతీయంగా గిరాకీ కల్గిన సరకులు మరియు ఉత్పత్తులను విదేశాలకు తరలించి టోకు పరిమాణంలో వ్యాపార లావాదేవీలను నిర్వహించుటయే 'అంతర్జాతీయ విపణి' అనబడును.



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 205 09-01-2020 16:02:32


## II. కాలము ఆధారంగా విపణి రకాలు

**అతి స్వల్పకాలిక విపణి (Very Short Period Market):** కొన్ని సరకులు నిర్ణయించిన పరిమితి కంటే ఎక్కువగా లభించవు. వీటిని తిరిగి మార్చుకోవడానికి వీలుకాదు. గిరాకీని బట్టి వస్తువుల వెల నిర్ణయించబడుతుంది. దీనినే 'అతి స్వల్పకాలిక విపణి' అంటారు. ఉదా॥ కూరగాయలు, పండ్లు, పువ్వులు మొదలగునవి.

**స్వల్పకాలిక విపణి (Short Period Market)** కొంత కాలపరిమితిని మాత్రమే కలిగి, వ్యాపార లావాదేవీలు నిర్వహించబడుటను 'స్వల్పకాలిక విపణి' అంటారు. అవసరానికి అనుగుణంగా వస్తుసరఫరా ఉంటుంది. ఉదా॥ కిరాణా సరుకులు

**దీర్ఘకాలిక విపణి (Long Period Market)** : ఉత్పత్తికి అనుగుణంగా వస్తు సరఫరాను సులభంగా మార్చుకోవడానికి వీలగును. గిరాకీకి తగినట్లు మార్పులకు లోనగును. కాలానుగుణంగా ధరలను నిర్ణయించు సౌలభ్యం విపణికి ఉంటుంది. ఉదా॥ ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలు మొదలగునవి.

## III. వ్యాపార లావాదేవీల ఆధారంగా విపణి రకాలు:




**తక్షణ చెల్లింపుల విపణి (Spot Market):** వ్యాపార లావాదేవీలను నిర్వహించు స్థలంలోనే, నిర్ణీత రొక్కం చెల్లింపబడుటను 'తక్షణ చెల్లింపుల విపణి' అంటారు. ఇందులో ఋణ సౌకర్యం ఉండదు.


**భవిష్య చెల్లింపుల విపణి (Future Market):** ఋణాల ఆధారంగా వస్తుసేవల పరివర్తన జరిగెడి విపణిని 'భవిష్య చెల్లింపుల విపణి' అంటారు. కొంతకాలం తర్వాత ఋణ చెల్లింపులు జరిగే హామీపై, ఈ విపణి కార్యకలాపాలు జరుగుతాయి.

## IV. పర్యవేక్షణ / నియంత్రణ ఆధారంగా విపణి రకాలు


**వ్యవస్థీకృత విపణి (Regulated Market) :** ప్రభుత్వశాఖల నియంత్రణ మరియు పర్యవేక్షణ కలిగిన విపణి కార్యకలాపాలకు 'వ్యవస్థీకృత విపణి' అని పేరు. దీని ప్రధానోద్దేశ్యం అక్రమ వ్యాపార లావాదేవీలను నిరోధించుటయే. నిర్ణీత ఉత్పత్తులు లేదా వస్తు సమూహాలకు ఇది వర్తించును. ఉదా॥ స్టాక్ మార్కెట్లు (వస్తు విపణి) ఒక వ్యవస్థీకృత విపణి.

**అవ్యవస్థీకృత విపణి (Unregulated Market):** ఇది ఒక స్వేచ్ఛా విపణి. ఎలాంటి పర్యవేక్షణ, నియంత్రణ లేకుండా స్వేచ్ఛగా జరిగెడి వ్యాపార లావాదేవీలను 'అవ్యవస్థీకృత విపణి' అంటారు. ఉత్పత్తి సరఫరా, గిరాకీ, ధరలు వంటి అన్ని అంశాలను విపణి శక్తులే నిర్ణయిస్తాయి. ఉదా॥ నిత్యావసర వస్తువులు.

## V. వ్యాపార పోటీ ఆధారంగా విపణి రకాలు




పటము 1 విపణి అమరిక రకాలు




పటము 2 అనారోగ్యకర పోటీ విపణి

### గుత్తాధిపత్యం / ఏకాధిపత్య విపణి:

నిర్ణీత విపణిలోని ఒక ఉత్పత్తిదారు లేదా విక్రయదారు, విపణి లావాదేవీలను తన నియంత్రణలో ఉంచుకొని, శాసించుటను.




7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 206 09-01-2020 16:02:32

'గుత్తాధిపత్య విపణి' అనబడును. ఈ విక్రయదారు ప్రత్యామ్నాయంలేని వస్తువులను మాత్రమే విపణియందు విక్రయించును. వినియోగదారులకు వేరే గత్యంతరం లేకపోవుట వలన, ఏకాధిపత్య విపణిలో తమ వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తారు.

**గుత్తాధిపత్య పోటీ విపణి (Monopolystic Market):**

'మోనోపోలిస్టిక్ కాంపిటీషన్' అను పదమును మొట్టమొదటగా హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎడ్వర్డ్ హెచ్.చాంబర్లీన్ అనునతడు ఉపయోగించెను. 1933లో ఇతను రచించిన 'థియరీ ఆఫ్ మోనోపాలిస్టిక్ కాంపిటీషన్' అను గ్రంథంలో ఈ పదం వాడబడెను. మోనోపాలిస్టిక్ కాంపిటీషన్ అను పదం గుత్తాధిపత్యం మరియు ఆరోగ్యకరమైన పోటీతత్వాల కలయికను సూచించుచున్నది. ఒక విపణి వ్యవస్థలో ఎక్కువమంది విక్రయదారులు మరియు కొనుగోలుదారులు ఉండి, ప్రతి విక్రయదారుని వస్తువులు, ఉత్పత్తులు లేదా సేవలు వేర్వేరు ప్రాధాన్యతాంశాలను కలిగియుండుటయే 'గుత్తాధిపత్య పోటీ విపణి' అనబడును.




**పరిమిత ఆధిపత్య విపణి (Oligopoly)**

దీనికి 'సముదాయక ఆధిపత్య విపణి' అని కూడా పేరు. 'ఓలిగోపాలీ' అనునది 'ఓలిగో' మరియు 'పాలీ' అనెడి రెండు గ్రీకు పదాలనుండి ఉద్భవించెను. 'ఓలిగో' అనగా 'కొందరు వ్యక్తులు' అనియూ, 'పాలీ' అనగా 'నియంత్రణ' అనియూ అర్థము. ఒకేరకమైన లేదా వేర్వేరు రకాలైన వస్తుసేవలను విక్రయించెడి కొందరు విక్రయదారుల సమూహ వ్యాపార లావాదేవీలను 'పరిమిత ఆధిపత్య విపణి' అని అంటారు.

**1. 'వినియోగదారు' అంటే ఎవరు?**

వ్యక్తిగత ప్రయోజనం కొరకు లేదా స్వయం ఉపాధి ద్వారా తననుతాను పోషించుకొనుట కొరకు తగిన పరిహారం చెల్లించి, వస్తువులను లేదా సేవలను కొనుగోలు చేయు వ్యక్తిని 'వినియోగదారు' అని అంటారు.

పరిహారం చెల్లింపు విధానం:

- ✓ నగదు చెల్లింపులు
- ✓ చెల్లింపు హామీ
- ✓ పాక్షిక నగదు చెల్లింపు మరియు పాక్షిక చెల్లింపు హామీ

నిర్దిష్ట వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసిన వ్యక్తికి తృప్తిని చేకూర్చినచో, అది లాభదాయకమగును.

**2. ఎవరు వినియోగదారు కాదు?**

ఒక వ్యక్తి:

- ✓ వస్తుసేవలను ఉచితంగా పొందినపుడు;
- ✓ వాణిజ్యపరంగా (లాభాపేక్ష కలిగి) వస్తుసేవలను కొనుగోలు చేయునపుడు;
- ✓ 'సేవా ఒప్పందం' ప్రాతిపదికన వస్తుసేవలను పొందినపుడు అతను 'వినియోగదారుడు' కాజాలడు.

**'అక్రమ వ్యాపార విధానము' అంటే ఏమిటి?**



ఏదేని వస్తు సేవల అమ్మకము, వినియోగం, సరఫరా మరియు గిరాకీని పెంపొందించడానికి,



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 207 09-01-2020 16:02:32

ఆమోదయోగ్యంకాని, నీతిబాహ్యమైన, తప్పుడు వ్యాపార మార్గాలను అనుసరించుటయే 'అక్రమ వాణిజ్య విధానము' అనబడును. కొన్ని అక్రమ వ్యాపార విధానాలు క్రింద ఇవ్వబడి ఉన్నాయి.

- అబద్ధపు ప్రచారం
- వస్తుసేవల నాణ్యత, కాలపరిమితిని తెలియజేయకపోవడం.
- ఒకసారి వాడిన, పునర్నవీకరణ చేయబడిన వస్తువులను క్రొత్త వస్తువులని నమ్మబలుకుట, విక్రయించుట.
- వస్తుసేవలకు పునరుద్ధరణ హామీ లేకపోవడం, నిరుపయోగం, పనిచేయకపోవడం.
- నిర్ధిష్ట గడువు, చెల్లుబాటు కాలం లేకపోవుట. వస్తుసేవల ధర మోసపూరితంగా ఉండుట.
- లాభసాటి బేరమునకై తప్పుడు ధరను సూచించుట.
- వాడుకదార్లకు అవసరంలేని వస్తువులను బహుమతులు ఎర చూపి వంచించి విక్రయించుట.
- నిర్ధిష్ట ఉత్పత్తి సంస్థల యొక్క ప్రామాణిక హామీలేని వస్తువులను విక్రయించుట.
- త్వరగా పాడైపోయే వస్తువులను తప్పుడు ప్రకటనల ద్వారా మంచి వస్తువులుగా నమ్మించి, అధిక వెలకు విక్రయించుట.
- నకిలీ వస్తువులను విక్రయించుట, వినియోగదారును మాయమాటలతో మోసగించుట (deceptive) మొదలగునవి.

మీకు తెలుసా?

**"ఒకసారి అమ్మిన వస్తువులు వాపసు తీసుకోబడవు, మార్చుకోబడవు, ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు వాపసు ఇవ్వబడదు".**

ఇలాంటి వ్యాపార సంస్థల ప్రకటన వాక్యాలు అక్రమ వ్యాపార విధానానికి ఉదాహరణలు. ఇవి చట్టపరంగా చెల్లుబాటు కావు.

## వినియోగదారుల భద్రత

వినియోగదారుల హక్కులను కాపాడుటకు, సక్రమ విపణి విధానం, పోటీ వైఖరి మరియు విపణి సమాచారమును పక్కాగా అందించుటకు దోహదపడు చట్ట సమూహ కార్యకలాపాలు "వినియోగదారుల భద్రత" అనబడును. వ్యాపార పోటీదారుల మధ్య అక్రమ వ్యాపార మార్గాలను నిరోధించడానికి 'వినియోగదారుల చట్టాలు' రూపొందించబడును. ఇవి సామాజిక హాని నుండి కూడా రక్షణ కల్పిస్తాయి. వినియోగదారుల హక్కులను పరిరక్షించడానికి రూపొందించబడిన ప్రభుత్వ నిబంధనలే "వినియోగదారుల భద్రతా హక్కులు". ఉదాహరణ: రక్షణ మరియు ప్రజారోగ్య సమస్యలు (ఆహారం) రూపొందు ప్రాంతాల్లో వ్యాపారం నిర్వహించుటకు గల కారణాలను, ఉత్పత్తి వివరాలను గూర్చిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలి.




S4E5I9

వినియోగదారులు సరైన విపణి ఐచ్ఛికాలను ఎంపిక చేసుకోడానికి, వినియోగదారుల సమస్యలను రూపుమాపడానికై వినియోగదారుల హక్కులు మరియు వినియోగదారుల హక్కుల సంస్థలతో, 'వినియోగదారుల భద్రత' అంశం అనుసంధానం చేయబడింది. కొన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర మరియు స్వచ్ఛంద సంస్థలు కూడా వినియోగదారుల హక్కుల రక్షణకు కృషి చేస్తున్నాయి.



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 208 09-01-2020 16:02:34

**ఉదాహరణ:**

**ట్రాయ్** (TRAI టెలికాం రెగ్యులేటరీ అథారిటి ఆఫ్ ఇండియా),

**ఇర్డాయ్** (IRDAI – ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారటీ ఆఫ్ ఇండియా)

**వినియోగదారుల ఎనిమిది ప్రాథమిక హక్కులు**

1. ప్రాథమిక అవసరాల హక్కు.
2. భద్రతా హక్కు.
3. సమాచారం పొందు హక్కు.
4. ఎంపిక చేసుకొను హక్కు.
5. ప్రాతినిధ్య హక్కు.
6. నష్టపరిహార హక్కు.
7. వినియోగదారుల విద్యా హక్కు.
8. ఆరోగ్యకర పరిసరాల హక్కు.

### వినియోగదారుల భద్రతా చట్టం – 1986 (COPRA)

వినియోగదారు అభిరుచుల పరిరక్షణా చట్టం (కోప్రా) 1986వ సం॥ భారతదేశ పార్లమెంటులో ఆమోదింపబడింది. వినియోగదారుల విజ్ఞప్తులను పరిశీలించుటకు, విపణి సంబంధిత సమస్యల పరిష్కారానికి తోడ్పడగల, 'వినియోగదారుల కౌన్సిల్" ఏర్పాటుకు ఈ చట్టం దోహదపడింది. 1986, అక్టోబరు నెలలో ఆమోదింపబడిన ఈ చట్టం, 1986, డిశెంబరు 24 వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది.

భారతదేశంలో చాలాకాలంగా అనధికారికంగా అమలులో ఉన్న అక్రమ వ్యాపార విధానాలను, వస్తుసేవల లోపములను నిర్ధారించుట కొరకు రూపొందింపబడిన కోప్రా చట్టం, వినియోగదారుల పాలిట 'అధికారిక మహాశాసనం' (మాగ్నాకార్టా) అగును. ఇది భారతదేశమంతటా విస్తృత అధికారాలు కల్గిన వినియోగదారుల ఫోరం మరియు అప్పీలేట్ కోర్టుల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. వినియోగదారుల వినతులకు అనుగుణమైన వ్యాపార దృక్పథాలను రూపొందించి, వినియోగదారులకు అధికారమును, భరోసాను అందించాయి.

వినియోగదారులలో సరైన అవగాహనను, జాగృతిని కల్పించడానికి జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో పలు వినియోగదారుల భద్రతా సంస్థలు ఏర్పాటు చేయబడెను. వీటితోపాటు పలు వినియోగదారు హక్కుల సంస్థలు మరియు ప్రభుత్వేతర సంస్థలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

### వినియోగదారు వాజ్యాల పరిష్కార సంస్థలు

**జాతీయ వినియోగదారు వాజ్యాల పరిష్కార సంస్థ:** (NCDRC): దీనిని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 10 మిలియన్ల రూపాయలు విలువ కలిగిన విపణి లావాదేవీలను ఈ సంస్థ విచారిస్తుంది.

**రాష్ట్ర వినియోగదారు వాజ్యాల పరిష్కార సంస్థ** (SCDRC): దీనికి 'స్టేట్ కమీషన్' అని కూడా పేరు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ రాష్ట్ర స్థాయి సంస్థ 10 మిలియన్ల రూపాయలు కంటే తక్కువ విలువ కలిగిన విపణి లావాదేవీలను విచారణ చేస్తుంది.

**జిల్లా వినియోగదారు వాజ్యాల పరిష్కార ఫోరం:** (DCDRF): రాష్ట్రంలోని అన్ని జిల్లాలయందు రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన ఈ సంస్థను 'జిల్లా ఫోరం' అని కూడా పిలుస్తారు. కొన్ని జిల్లాల్లో ఒకటి కంటే ఎక్కువ జిల్లా ఫోరంలు ఏర్పాటు చేయబడినవి. ఇది జిల్లా పరిధిలో 2 మిలియన్ల రూపాయలు విలువ కలిగిన విపణి లావాదేవీలను విచారణ చేస్తుంది.

### వినియోగదారుల భద్రతా చట్టం – 2019

2019 ఆగష్టునందు భారత పార్లమెంటు వినియోగదారుల హక్కుల పరిరక్షణలో మైలురాయిగా చెప్పబడు వినియోగదారుల భద్రతా బిల్లు -2019 ను ఆమోదించెను. నేటి డిజిటల్ యుగంలో వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు, సమర్థవంతంగా వ్యవహరించి, పరిష్కరించుటయే దీని ప్రధాన లక్ష్యం. ఈ క్రొత్త చట్టం కేంద్రప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన నాటినుండియే అమల్లోకి వచ్చింది. 3 దశాబ్దాల క్రితం రూపొందిన వినియోగదారుల భద్రతా చట్టం- 1986 స్థానాన్ని, ఆధునిక కాలానికి అనుగుణంగా ఈ క్రొత్త చట్టం భర్తీ చేసింది.



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 209 09-01-2020 16:02:34



## నూతన వినియోగదారు భద్రతా చట్టం యొక్క ప్రత్యేకతలు:

1. **ఇ–కామర్స్ ట్రాన్సాక్షన్స్:** ఈ క్రొత్త చట్టం 'వినియోగదారు' అను పదానికి విస్తృత నిర్వచనము చేసియున్నది. ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ పరివర్తన, లేదా ఎలక్ట్రానిక్ పరివర్తన, టెలీషాపింగ్, ప్రత్యక్ష విక్రయం, మల్టీ లెవల్ మార్కెటింగ్ మొదలగు మాధ్యమాల ద్వారా ఏదేని నిర్ణీత వస్తుసేవలను కొనుగోలు చేయు వ్యక్తి "వినియోగదారు" అనబడును.


2. **ఆర్థిక లావాదేవీల అధికార పరిధి విస్తరణ:** క్రొత్త చట్టమునందు సవరించిన అధికార పరిధి నిర్ణయించబడినది. దీని ప్రకారం, జిల్లా వినియోగదారుల ఫోరం10,000,000 (పది మిలియన్ల భారతీయ నగదు) విలువ కలిగిన వ్యాజ్యాలను విచారణ చేయవచ్చు. రాష్ట్ర కమీషను 10 మిలియన్లకు పైబడిన మరియు 100 మిలియన్లకు లోబడిన వ్యాజ్యాలను విచారించవచ్చును. జాతీయ కమీషను 100 మిలియన్లకు పైబడిన వ్యాజ్యాలను విచారించవచ్చును.

3. **ఇ–ఫైలింగ్ ఫిర్యాదులు:** వినియోగదారులు తమ ఫిర్యాదులను ఇ–ఫైలింగ్ ద్వారా అందించుటకు, వ్యాజ్యాల విచారణను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా నిర్వహించుటకు ఈ క్రొత్త చట్టం అవకాశం కల్పించుచున్నది.

4. **కేంద్ర వినియోగదారుల భద్రతా సంస్థ ఏర్పాటు:** ఈ నూతన చట్టము విస్తృత అధికారాలు గల కేంద్ర వినియోగదారుల భద్రతా సంస్థ (CCPA) అనబడు ఒక అధికారిక పర్యవేక్షణ సంస్థను ఏర్పరచడానికి ప్రతిపాదించెను. ఒక డైరెక్టర్ జనరల్‌ను అధినేతగా కలిగియున్న ఈ విచారణ సంస్థ, వినియోగదారు చట్టాల ఉల్లంఘనకు సంబంధించిన వ్యాజ్యాలపై న్యాయ విచారణ చేపట్టును, వివాదాలను పరిష్కరించును.

5. **అక్రమ వాణిజ్య మార్గాలు:** ఈ నూతన చట్టం, అక్రమ వాణిజ్య విధానాలకు మరింత విస్తృత నిర్వచనమును అందించియున్నది. వినియోగదారులు అందించిన వ్యక్తిగత వివరాలను బయటపెట్టుట, లావాదేవీల రహస్యాలను బహిరంగపరుచుట వంటివి కూడా నేరపూరితమైనవని నిర్ధారించియున్నది.

6. **మోసపూరిత వాణిజ్య ప్రకటనలకు జరిమానా విధింపు:** మోసపూరిత ప్రకటనలు మరియు తప్పుడు వాణిజ్య ప్రకటనల ద్వారా వినియోగదారులను మోసగించెడి ఉత్పత్తిదారు లేదా బదలాయింపు లేఖకుడు (Endorser) కేంద్ర వినియోగదారుల భద్రతా సంస్థ (CCPA) కు 10 లక్షలు అపరాధ రుసుముగా (జరిమానా) చెల్లించాల్సి ఉంటుంది. అదే నేరానికి రెండు సంవత్సరాల జైలు శిక్ష కూడా విధించవచ్చును. ఒకవేళ అదేనేరం పునరావృతమైతే, 50 లక్షలు (5 మిలియన్లు) జరిమానా మరియు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధింపబడును. మోసపూరిత వాణిజ్య ప్రకటనలు చేస్తే ఉత్పత్తి సంస్థను మరియు ఉత్పత్తిని ఒక సంవత్సరకాలం పాటు నిషేధించెడి అధికారం కూడా CCPA కు ఉంది. తర్వాతి ఒక్కో నేరానికి మూడు సంవత్సరాల వంతున అదనపు జైలు శిక్ష విధింపబడును.




## భారతదేశములో ఉన్న వినియోగదారు న్యాయస్థానాలు:

**జాతీయ వినియోగదారు వ్యాజ్యాల పరిష్కార సంఘం (NCDRC):** దేశవ్యాప్తంగా నమోదగు ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగిన విపణి లావాదేవీ వ్యాజ్యాలను NCDRC విచారించి,



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 210 09-01-2020 16:02:35

వివాదాలను పరిష్కరించును. వినియోగదారుల రక్షణలో తలమానిక సంస్థ అయిన ఈ నేషనల్ కమీషన్, దేశంలోని వినియోగదారు వ్యాజ్యాలకు సమీక్షా న్యాయస్థానముగా (అప్పీలేట్ కోర్టు) ఉన్నది. వినియోగదారుల భద్రతా చట్టం – 1986 క్రింద 1988లో ఏర్పరచబడిన జాతీయ వినియోగదారు వ్యాజ్యాల పరిష్కార సంస్థ, భారతదేశంలోని ఒక పాక్షిక న్యాయస్థానం (**Quasi Judicial** ) అగును. దీని ప్రధాన కార్యాలయం 'న్యూఢిల్లీ'లో ఉంది. సుప్రీం కోర్టు యొక్క మాజీ న్యాయమూర్తి లేదా వర్తమాన న్యాయమూర్తి **NCDRC** యొక్క అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

**రాష్ట్ర వినియోగదారు వ్యాజ్యాల పరిష్కార సంఘం (SCDRC):** 20 లక్షల నుండి ఒక కోటి రూపాయలు విలువ కల్గిన, రాష్ట్ర పరిధిలోని వినియోగదారుల వ్యాజ్యాలను **SCDRC** విచారణ చేస్తుంది. జిల్లా ఫోరంలు ఇచ్చెడి తీర్పులను సమీక్షించెడి అధికారం **SCDRC** లకు ఉంటుంది.

**జిల్లా వినియోగదారు వ్యాజ్యాల పరిష్కారం ఫోరం (DCDRF):** జిల్లా స్థాయిలో 20 లక్షల రూపాయలు విలువ చేయు వినియోగదారుల వ్యాజ్యాలను విచారణ చేసి పరిష్కరించును.

**ముఖ్యమైన వినియోగదారు చట్టాలు:**

✓ వినియోగదారుల భద్రతా చట్టం, 1986
✓ చట్టబద్ధ తూనికల చట్టం, 2009
✓ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆక్ట్, 1986
✓ నిత్యావసర సరకుల చట్టం, 1955
✓ దొంగ వ్యాపారాల నియంత్రణ మరియు నిత్యావసర సరకుల సరఫరా, పర్యవేక్షణ చట్టం, 1980

అంతర్జాతీయసంస్థల వినియోగదారు చిరునామా: http://consumeraffairs.nic.in

భారతీయ సంస్థ NDRC :http://ncdrc.nic.in/

రాష్ట్ర సంస్థ :http://ncdrc.nic.in/statelist.html

జిల్లా ఫోరం :http://ncdrc.nic.in/districtlist.html

## సారాంశము

❖ నేడు విక్రయదారులు వ్యాపార లావాదేవీల కొరకు, వినియోగదారును రాజులాగా సంతృప్తి పరచవలసి ఉంది. ముందు కాలంలో వస్తువులను కొనుగోలు చేయునప్పుడు వినియోగదారులు కదు జాగరూకతతో వ్యవహరించేవారు. కాని, ఈ రోజుల్లోని ఆర్థిక విధానాలు, ప్రభుత్వ చట్టాలు, వినియోగదారు భద్రత, ప్రభుత్వేతర సంస్థ, విపణిలో తీవ్ర పోటీతత్వం మొదలగు కారణాల వలన, విక్రయదారులే కదు జాగరూకతను పాటించవలసి ఉన్నది. కావున, ఆర్థిక విధానాలు మరియు చట్టాలు వినియోగదారుల హక్కులను సంరక్షించుచున్నాయి. అవగాహనా రాహిత్యాన్ని తొలగించుకోవడం ద్వారా, వినియోగదారుల హక్కులు మరియు భద్రతలవైపు వినియోగదారులు సాధికారతను సాధించడమే ప్రస్తుతమునకు అవసరం.

| పదకోశం | | | |
|---|---|---|---|
| 1. | సరుకులు | వ్యాపార వస్తువులు, కిరాణా సరుకులు | Commodities |
| 2. | ఆనవాయితీ | సర్వసాధరణం | Prevalent |
| 3. | సమూహం | ఒకేరకమైన వస్తువుల నిల్వ | Cluster |
| 4. | తక్షణం | వెనువెంటనే, ఆలస్యం లేకుండా | Instantaneously |
| 5. | నకిలీ | నిజ వస్తువుల్లాగానే ఉండునది | Spurious |
| 6. | బాధించుట | శారీరకంగా లేదా మానసికంగా దాడిచేయడం | Vulnerable |
| 7. | పరిష్కారం | సమస్యను రూపుమాపుట, పరిహారం | Redress |
| 8. | ద్రవ్యసంబంధితం | ఆర్థిక కార్యకలాపము | Pecuniary |



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 211 09-01-2020 16:02:35

## మూల్యాంకనము

### I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము:

1. ఒక వినియోగదారుడు ఉత్పత్తిదారునిపై 'నకిలీ ఉత్పత్తి' అని ఫిర్యాదు చేయడానికి వీలుకాని అంశం ఏది?
   అ) నిర్దిష్ట కాలపరిమితి లేకపోవడం
   ఆ) వస్తువు యొక్క ధర
   ఇ) ఉత్పత్తి వస్తువు యొక్క సమూహ సంఖ్య
   ఈ) ఉత్పత్తిదారుని చిరునామా

2. ఉత్పత్తిదారునుండి వినియోగదారు పలు సమస్యలను ఎదుర్కొనుటకు కారణమగునది ఏది?
   అ) అక్రమ వ్యాపార విధానాలు
   ఆ) వస్తువుల లభ్యత
   ఇ) స్థిర నాణ్యత కలిగిన వస్తువులు
   ఈ) ఉత్పత్తి పరిమాణం

D2W5K4

3. ఒక ఉత్పత్తిని గురించిన సమగ్ర సమాచారం వినియోగదారునకు తెలియజేయుట దేనికి తోడ్పడుతుంది?
   అ) పెట్టుబడులు పెట్టుటకు
   ఆ) వస్తువిక్రయ నిర్ణయానికి
   ఇ) వస్తువులను ఋణం ద్వారా పొందడానికి
   ఈ) వస్తువులను కొనుగోలు చేయడానికి

4. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఏర్పాటు చేయబడి, వినియోగదారుల వినతులకు అనుగుణంగా, అక్రమ వ్యాపార విధానాన్ని అరికట్టి, వ్యాజ్యాలకు తగిన పరిష్కారం అందించెడి విధాన వ్యవస్థను ఏమని పిలుస్తారు?
   అ) మూడంచెల వ్యవస్థ ఆ) ఒక అంచె వ్యవస్థ
   ఇ) రెండంచెల వ్యవస్థ ఈ) నాలుగంచెల వ్యవస్థ

5. ఒకసారి వినియోగించిన వస్తువును పునరుద్ధరణ చేసి, నాణ్యత కల్గిన తాజా వస్తువుగా చేయడం
   అ) శుద్ధీకరణ ఆ) నకిలీ వస్తువు
   ఇ) సంస్కరించుట ఈ) పరివర్తన

### II. ఖాళీలను పూరింపుము

1. రెండు లేదా అంతకంటే ఎక్కువ వస్తువులు, సేవలు మరియు సమాచారమును ________ చేసుకొను వ్యవస్థకు 'విపణి' అని పేరు.
2. వ్యవస్థీకృత విపణియందు ________ సంస్థల పర్యవేక్షణ ఉంటుంది.
3. ఒకే వ్యక్తి, ఒక విపణి వ్యవస్థనంతటినీ శాసించునట్టి విధానాన్ని ________ అంటారు.
4. అక్రమ వ్యాపార విధానాల నుండి వినియోగదారులకు రక్షణ కల్పించెడి 'మాగ్నాకార్టా' ________

### III. జతపరుచుము:

| | | |
|---|---|---|
| 1. | వినియోగదారుల భద్రతా చట్టం | 1955 |
| 2. | చట్టబద్ధ తూనికల చట్టం | 1986 |
| 3. | బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆక్ట్ | 2009 |
| 4. | నిత్యావసర వస్తువుల చట్టం | 1986 |

### IV. క్రింది కథనమును సరిచూడుము:

1. **కథనం :** స్థానిక విపణి యందు స్థానికంగా నివసించెడి విక్రయదారులు మరియు కొనుగోలుదారులు మాత్రమే ఉంటారు.
   **కారణం:** నియమిత భౌతిక లేదా భౌగోళిక ఉనికి మాత్రమే విపణి కాదు.
   అ) కథనం, కారణం సరి. కారణము కథనానికి సరియైన వివరణ.
   ఆ) కథనం, కారణం సరి. కానీ కారణము కథనానికి సరియైన వివరణ కాదు.
   ఇ) కథనం సరి, కారణం సరికాదు.
   ఈ) కథనం సరికాదు, కారణం సరి.

### V. క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

1. 'విపణి' అంటే ఏమిటి?
2. వినియోగదారు భద్రతను నిర్వచించుము.
3. వినియోగదారుల హక్కులేవి?
4. వినియోగదారు న్యాయస్థానాల కర్తవ్యాలేమిటి?
5. విపణిలోని వివిధ రకాలను, వాటి ధర్మాలను వ్రాయుము.

### VI. కార్యకలాపము

1. నిత్యజీవితంలో మనం ఉపయోగించెడి ఏదేని పది నిత్యావసర వస్తువులను, వాటి ధరలను జాబితా చేయుము.



7th Std - Social Science Term III Civics Uni 2 EM.indd 212 09-01-2020 16:02:35

7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 213 09-01-2020 16:04:52

## అధ్యాయము -3

# రహదారి భద్రత



### అభ్యసన లక్ష్యాలు

- ❖ రహదారి భద్రత ఆవశ్యకతను అర్థం చేసుకొంటారు.
- ❖ రహదారి విపత్తులకు కారణములు పరిశీలిస్తారు.
- ❖ రహదారి భద్రత పద్ధతులను జాబితా చేస్తారు.
- ❖ ప్రభుత్వము మరియు వ్యక్తిగత రహదారి భద్రతలు గుర్తిస్తారు.
- ❖ రహదారి భద్రత వారం, రహదారి చిహ్నములు మొదలైన వాటిని అర్థం చేసుకొంటారు.

Q4S2U7

Safe driving, Saves lives, Drive fine, Avoid fine

### పరిచయము

విప్లవాత్మక ఆవిష్కరణ అంశమైన చక్రము: రవాణా నుండి యంత్రముల వరకు అనేక సాంకేతిక ఆవిష్కరణలకు దారితీసింది. ఇది మన దైనందిన జీవితంలో ఉపయోగించెడి ప్రాథమిక ఆవిష్కరణలలో ఒకటి. చక్రం యొక్క ఆవిష్కరణ అపారమైన రహస్యం. అయినప్పటికీ, ఇది వాహనముల చరిత్రలో మనిషి యొక్క చాతుర్యాన్ని ప్రదర్శిస్తుంది. రెండు చక్రాలు, మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాలు లేని ప్రపంచాన్ని ఊహించగలమా?

### రహదారి భద్రత




ప్రతిరోజు మనం పాఠశాలకు, కళాశాలకు, కార్యాలయానికి, అంగళ్ళకు వెళ్లడానికి , బంధువులు మరియు స్నేహితులను కలుసుకొనుటకు రహదారులను ఉపయోగిస్తాము. రహదారులలో ప్రయాణించినప్పుడు భద్రతగా ఉండాలి. రహదారి భద్రత అనగా రహదారులలో ప్రయాణించు వారిని మరణము మరియు తీవ్రగాయాలు నుండి రక్షించు పద్ధతులు మరియు నడవడికలను సూచించును.

### రహదారి భద్రత యొక్క ఆవశ్యకత



ప్రపంచంలోనే భారతదేశమునందు ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరగడం విచారకరం. ప్రపంచవ్యాప్తంగా పది శాతం రోడ్డు ప్రమాదాలకు భారతదేశం బాధ్యత వహిస్తుంది. రోడ్డు ప్రమాదాలు భారతీయుల జీవితాలను, వృద్ధిని మరియు ఆర్థిక వ్యవస్థను భయపెడుతున్నది.

## రహదారి ప్రమాదాలు కారణాలు

### వాహనాలు నడుపునప్పుడు ఏకాగ్రత లోపించడం



వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రత లోపించడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా ఉన్నవి. చోదకుడు వాహనములు నడుపు సందర్భాలలో ఇతర పనులను చేయడం వలన ఏకాగ్రత లోపించడం కలుగును. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్లో మాట్లాడడం, సంక్షిప్త సందేశాలు పంపడం లేదా ఇతర కార్యకలాపాలలో పాల్గొనడం వంటివి ఏకాగ్రత లోపానికి దారి తీస్తుంది.

### నియంత్రణ లేకుండా వాహనములను నడుపుట



నియంత్రణ లేకుండా వాహనాలు నడపడం, అనగా రహదారి నిబంధనలను ఉల్లంఘించడం రహదారి నిబంధనలను గౌరవించకుండా డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా వాహనములు నడుపు మనస్తత్వం కలిగి ఉండుట.

### రాత్రుల్లో వాహనములు నడుపుట



రాత్రి సమయంలో డ్రైవింగ్ చేయడానికి ఎక్కువ ఏకాగ్రత అవసరం. నియంత్రణ లేని నిద్ర, ఎక్కువ దూరం వాహనాలు నడుపుట వలన ఏర్పడు అలసట మరియు రహదారిపై తక్కువ కాంతి కలిగి ఉండుట ఘోరమైన రోడ్డు ప్రమాదాలకు కారణములగును.

### వాహనముల మధ్య తగిన దూరం పాటించక పోవుట



ఒక వాహనం యొక్క డ్రైవర్ తన వాహనం మరియు దాని ముందు వాహనాల మధ్య నడుపు సందర్భాలలో, ముందు వాహనం అకస్మాత్తుగా ఆగినపుడు, వెనుక వాహనం దానితో ఢీకొనును.

### వాహనాల రద్దీ

పెరుగుతున్న వాహనాల సంఖ్య వలన రహదారిపై వాహనాల రద్దీ మరియు కాలుష్యం పెరుగుతున్నది.



7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 214 09-01-2020 16:04:53



## రహదారుల స్థితి



వాహనాల సంఖ్య పెరిగినప్పటికీ రహదారులు విస్తరణ తక్కువగానే ఉన్నది.

## రక్షణ కవచాలు ధరించక పోవడం



ద్విచక్ర వాహనాలు నడుపు వారు శిరస్త్రాణం ధరించకుండుట, నాలుగు చక్రాల వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించకపోవడం ప్రమాదాలను మరింత తీవ్రతరం చేస్తుంది.

## పాదచారులకు ఓర్పు లేకుండుట



రహదారిపై నడుస్తున్న పాదచారుల అసహనం మరియు రహదారి విధులను నిర్లక్ష్యం చేయడం ప్రమాదాలకు కారణం అవుతుంది.

## ఇతర కారణములు




మద్యం త్రాగి వాహనం నడపడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం, వేగంగా నడపడం మరియు కాపలా లేని రైల్వే గేట్లను అజాగ్రత్తగా దాటడం లాంటి వాటి వలన ప్రాణనష్టం ఎక్కువగును. కావున, చాలా కుటుంబాలు ఆదాయమును సమకూర్చు వారిని కోల్పోవుచున్నారు.

H4G7S4

## రహదారి భద్రతా విధులు

ప్రతి దేశము దాని పౌరుల శ్రేయస్సు కొరకు, రహదారి నియమాలు మరియు నిబంధనలు రూపొందించినవి. భారతదేశం కూడా రహదారి వినియోగదారులకు ప్రమాదం లేకుండా ఆపదలను నివారించడానికి రహదారి భద్రతా నియమాలను రూపొందించింది.

# 10 రహదారి భద్రత కోసం ముఖ్యమైన నియమాలు



**నిలబడండి లేదా వేగాన్ని తగ్గించండి**

జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులు సురక్షితంగా వెళ్లడానికి అనుమతించే త్రోవను ఉపయోగించడానికి పూర్తి హక్కు ఉంది (నియంత్రణ 11)[1]



**సీటు బెల్టును ధరించుట**

సీటు బెల్టు ధరించడం వలన అది మిమ్మల్ని మరియు మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుతుంది. రోడ్డు ప్రమాదాలలో 60శాతం సీటు బెల్టు ధరించకుండుట కారణము.



**రహదారి నియమాలు మరియు సంకేతాలను అనుసరించుట**

రహదారి విపత్తులను నివారించుటకు (భాగము 119) స్పీడ్ బ్రేకర్లను అతిక్రమించకుండుట



**వేగ పరిమితిని పాటించుట**

మీ భద్రత మరియు ఇతరుల భద్రత కొరకు ప్రజలు నివసించే ప్రదేశం మరియు వాణిజ్య ప్రదేశాలు గల చోట్లలో సరైన వేగ పరిమితిని పాటించాలి గంటకు దాదాపు 20 కిలోమీటర్ల నుండి 30 కిలోమీటర్ల వరకు(భాగము 112)



**వాహనమును సరైన విధంగా పరామర్శించడం**

వాహనానికి ఎక్కువ మరమ్మతులు చేయకుండా మరియు వాహనాన్ని నియంత్రించడంలో ఇబ్బందులు లేనిచో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చును (విభాగం 190).



**వాహనమును నడిపేటప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించకుండుట**

ప్రమాదాలకు దారి తీసే ఇతర ఆలోచనలను నివారించండి ( భాగం 184)[3].



**శిరస్త్రాణం ధరించుట**

ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు శిరస్త్రాణం ధరించడం వలన రక్షణ కలుగును. నాణ్యమైన శిరస్త్రాణమును ధరించినచో తలకు ఏర్పడు తీవ్రమైన దెబ్బలనుండి 70% తప్పించుకొనుటకు అవకాశము కలదు.




**వాహనాన్ని వేగంగా నడపకుండుట**

మీ భద్రత మరియు రహదారి వినియోగదారుల భద్రతను నిర్ధారించుట (విభాగం 184).



**ఇతరులపై శ్రద్ధ చూపుట**

రహదారులను అందరూ ఉపయోగించే విధంగా మార్గం కల్పించుట. ఇతరులపై శ్రద్ధవహించి నడుపుట ఆవశ్యకత అగును. అతి వేగంగా వాహనాలు నడపడం వలన రహదారిని ఉపయోగించు వారికి, మీకు విపత్తు ఏర్పడును. జవాబుదారులుగా ఉండండి. మద్యం సేవించి వాహనం నడపడం చేయరాదు (భాగము 185).



**మద్యం సేవించి వాహనం నడపరాదు.**

నిర్లక్ష్యం / వల్ల ఏర్పడే ప్రమాదాలను నివారించడం: బాధ్యతగా వ్యవహరించండి. మద్యం సేవించి వాహనం నడపకండి (విభాగం 125).

**1.** రహదారి నిబంధన నియమము **1989** **2.** కేంద్ర మోటార్ వాహన నిబంధనలు **1989** **3.** మోటార్ వాహన నిబంధనలు **1968.**

భారతీయ చట్టం ప్రకారం, డ్రైవింగ్ లైసెన్స్ పొందుటకు అర్హత వయసు 18 సంవత్సరములు. వాహనములు నడుపునప్పుడు సెల్ఫోన్ వాడటం నిషేధించబడింది. వైద్యశాల లేదా పాఠశాల ప్రాంగణం సమీపంలో వాహనాలు శబ్దం చేయుట నిషేధించబడినది. ద్విచక్ర వాహనములు నడుపునప్పుడు నాణ్యతగల శిరస్త్రాణమును ధరించవలెను. వాహనము ఎక్కుటకు ముందే శిరస్త్రాణమును ధరించవలెను. కారులో ప్రయాణించినప్పుడు డ్రైవర్ మరియు అతని ప్రక్కన కూర్చొను వ్యక్తి కూడా సీట్ బెల్ట్ ధరించవలెను. ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు అధిక బరువును ఎక్కించరాదు. ద్విచక్ర వాహనములు నడుపు వారు వారి వెనుక ఒక వ్యక్తిని మాత్రమే అనుమతించవలెను. మొత్తం కుటుంబ సభ్యులను ఎక్కించరాదు. ప్రతి డ్రైవర్ తన వాహనమునకు, ముందు వాహమునకు మధ్య సరైన దూరమును విడిచి నడపవలెను. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లోని మలుపు ప్రదేశాలలో వేగాన్ని నియంత్రించి నడపవలెను. రోడ్డు రవాణా చట్టం 1988 లో పార్లమెంటునందు ఆమోదించి, 1989లో దేశవ్యాప్తంగా అమలు చేయబడింది.

## నివారణ చర్యలు

### ప్రభుత్వము

రహదారి రవాణా మరియు రహదారి మంత్రిత్వ శాఖ ద్వారా, భారత ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి చర్యలు తీసుకున్నది.

i) ప్రమాదాలు అధికంగా జరుగు ప్రాంతాల్లో రోడ్లు మరమ్మత్తు చేయుట మరియు అభివృద్ధి పరచుట

ii) రవాణా రద్దీగల రహదారులందు ట్రాఫిక్ సంకేతాలు మరియు రహదారి చిహ్నాలు సరైన విధంగా పనిచేయుటను నిర్ధారించుట.



7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 216 09-01-2020 16:04:53

iii) నగర మరియు గ్రామ ప్రాంతాలలో నాణ్యతతో కూడిన రహదారులను నిర్మించుట.

iv) అతి వేగంగా వాహనములు నడుపు వారిని గుర్తించుటకు సీసీటీవీ కెమెరాలను అమర్చుట.



v) రహదారులలో కాలువలు మరియు గుంతలు త్రవ్వటను నివారించుట.

vi) రహదారి ఆక్రమణలను తొలగించి పాదచారులు భద్రంగా నడిచి వెళ్ళుటను నిర్ధారించుట. ప్రజలు రహదారి నియమాలను గౌరవించకపోతే ప్రభుత్వం కఠినమైన నియమాలను అమలు చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకొనవలెను.

## వ్యక్తులు

వాహనమును నడిపే వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి శిక్షణ మరియు పరీక్షలయందు ఉత్తీర్ణత పొంది ఉండాలి. వాహన దారులు తమ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, వాహన పన్ను సర్టిఫికెట్, అనుమతి మరియు అర్హత సర్టిఫికేట్లను ఉంచుకోవాలి.

వాహనం యొక్క బ్రేక్ అకస్మాత్తుగా పనిచేయకపోతే తీవ్రమైన ప్రమాదాలు జరుగుతాయి కాబట్టి, వాహనం మంచి స్థితిలో ఉంచుకొనుట, తగిన వ్యవధిలో మరమ్మతులు చేసి నడుపుట ఆవశ్యకమైనది.

కార్ పూలింగ్: ఒకరి కంటే ఎక్కువమంది కలిసి భాగస్వామ్యములో ఒక కారులో ఒక ప్రదేశానికి ప్రయాణించుట. మరియు ఒకే ప్రదేశమునకు పలు కార్లను ప్రయోగించుట, నివారించుట.

రక్షా వాహన భద్రతా ఉద్యమం రక్షా ఒక ఆటోమేటిక్ సాధనము. ఇది వాహనానికి అమర్చబడి, వాహనం ఆచూకీ, వాహనం యొక్క ఇంజన్ పనితీరు మరియు ఉద్రిక్తతలు తక్షణమే తెలియపరచును.

రహదారుల లోపల గల గుంతలు మరియు రోడ్డు హంప్స్ల కారణంగా ఏర్పడే ప్రమాదాలను నివారించడానికి వాహనాలలో రక్ష భద్రత పరికరము అమర్చబడి ఉండటం వల్ల రహదారుల రోడ్ల హంప్స్ల గురించి ముందు జాగ్రత్తలను పాడైన రోడ్డు గురించి పరిమితులను దాటడం గురించి డ్రైవర్కు హెచ్చరిక ఇస్తుంది.

కార్ పూలింగ్ వల్ల రహదారులపై వాహనాల సంఖ్య తగ్గుతుంది. చాలా మంది ఒకే వాహనాన్ని ఉపయోగించడం వలన ఇంధనము, డబ్బు మరియు సమయము ఆదా చేయబడును. రహదారిపై ఎటువంటి ట్రాఫిక్ రద్దీ ఏర్పడదు. వాయు కాలుష్యం తగ్గును. తోటి వారిని బాగా అర్థం చేసుకొని మంచి సంబంధమునకు దారి తీస్తుంది.

## తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు

యువకులకు రహదారి భద్రతా విద్యను అందించడంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. తల్లిదండ్రులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినట్లయితే, వారి పిల్లలు భవిష్యత్తులో తల్లిదండ్రులలాగానే ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తారు. అందువలన పెద్దలు ట్రాఫిక్ నియమాలను పాటించి మార్గదర్శకులుగా మెలగవలెను. తల్లిదండ్రులు కంప్యూటర్ మరియు వీడియో గేములందు వాహనం వేగంగా నడుపుట వంటి సన్నివేశాలు వీక్షించుటకు, ఆడుటకు పిల్లలను అనుమతించరాదు. ఎందుకనగా, తరువాతి కాలంలో పిల్లలు వాహనాలను వేగంగా నడుపు అలవాటును ఏర్పరచును. కాబట్టి, ప్రభుత్వం ఇలాంటి ఆటలను నిషేధించాలి.




7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 217 09-01-2020 16:04:54




ట్రాఫిక్ సంకేతాలు మరియు నియమాలను తెలుసుకోవడానికి పిల్లలకు సహాయపడండి. సరైన సంకేతం కోసం వేచి ఉండి, జీబ్రా క్రాసింగ్ దాటమని పాదచారులకు సలహా ఇవ్వండి. రహదారులలో అటు ఇటు అడ్డంగా పరుగెడరాదని హెచ్చరించవలెను. రోడ్డుపై నడుస్తున్నప్పుడు కాలిబాటను ఎలా వినియోగించాలో నేర్పించాలి.

బాల్యదశ నుండి రహదారి భద్రత విద్యను నేర్పించాలి. పాఠశాల పాఠ్యప్రణాళికలో రవాణా విద్య ఒక భాగంగా చేర్పించాలి. పాఠశాలలో రహదారి భద్రతకు సంబంధించిన పోటీలను, నినాదములు మరియు వ్యాసములు వ్రాయుట వంటి కార్యకలాపాల ద్వారా రహదారి భద్రతను బలోపేతం చేయవచ్చు.

## ప్రసార మాధ్యమాలు




రహదారి భద్రతపై అవగాహన కల్పించే బాధ్యత రేడియో, టెలివిజన్, సినిమా మరియు ప్రకటనల వంటి ప్రసార మాధ్యమాలకు ఉన్నది.

వాహనదారులలో అవగాహన పెంచడానికి సచిన్ టెండూల్కర్ 45వ పుట్టినరోజు సందర్భంగా ముంబై పోలీసులు వీడియోను విడుదల చేశారు. శిరస్త్రాణం ధరించి గొప్ప సాధనలు సాధించిన ఇతనిని చూడండి. మనము అతనిని అనుసరిస్తామని ప్రస్తావించబడింది.



## ట్రాఫిక్ సంకేతాలు




రహదారిపై ట్రాఫిక్ సంకేతములు నిశ్శబ్దమైన చోదకుడిగా పనిచేయును. నిలుపుము, వేగ పరిమితి, కుడివైపు తిరగండి, ఎడమ మలుపు లేదు మొదలగు ట్రాఫిక్ సంకేతాలు తప్పనిసరి. డ్రైవర్‌కు హెచ్చరిక చేయు సంకేతాలు అగుటచే వీటిని హెచ్చరిక సంకేతాలు అంటారు. వైద్యశాల, పెట్రోల్ బంక్, విశ్రాంతి స్థలము, పార్కింగ్ స్థలం వంటి సమాచారం అందించడం వలన, వీటిని సమాచార సంకేతాలు అని పిలుస్తారు.

## రహదారి భద్రత వారం



ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడానికి మరియు రహదారి ప్రమాదాలను తగ్గించడానికి రహదారి భద్రతా వారం జాతీయ భద్రతా కార్యక్రమంగా జరుపబడుతుంది. ఇది ప్రతి సంవత్సరము అనుసరించబడుతుంది. దీనిని ఎంతో ఆనందంతో, ఉత్సాహంతో జరుపుకుంటారు. రహదారి భద్రతకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు జరుపబడును. రహదారి భద్రత గురించి బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేయబడతాయి.

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరిలో రహదారి భద్రతా వారమును ఆచరించుచున్నది.

## సలహాలు

- ❖ ఒక కిలో మీటరు లేదా రెండు కిలోమీటర్ల దూరము నడవడం మరియు సైకిల్‌లో వెళ్లడం మంచి వ్యాయామంగా భావించబడును.
- ❖ పరిసరములకు కాలుష్యం ఏర్పరచని వాహనములు ఉపయోగించవలెను.
- ❖ కాపలా లేని రైల్వే క్రాసింగ్‌లను వ్యవస్థాపించే ఆలోచనలు అమలు చేయుట.
- ❖ సైకిల్‌నందు వారికి రహదారులలో ప్రత్యేక మార్గమును ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గి పలు ప్రయోజనాలు పొందవచ్చును. సైకిల్‌లో వెళ్లడం ఆరోగ్యకరమైన అలవాటు మరియు వాయు కాలుష్యాన్ని నివారించుటకు మార్గమగును.
- ❖ వాహన ఉత్పత్తిదారులు ద్విచక్ర వాహనాలను ఉత్పత్తి చేసే సమయంలోనే, వేగ పరిమితిని గరిష్టంగా 50 కి. మీ/గంట పైన ప్రయాణించుటకు వీలు కానట్లుగా రూపొందించవలెను.
- ❖ వాస్తవ సంఘటనల ద్వారా లేదా ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన పెంచడం అవసరమైనది.

## సారాంశము

- ❖ రహదారి భద్రత అనేది రహదారిని ఉపయోగించు వారిని మరియు వాహనదారులను ఘోర ప్రమాదాలు నుండి మరియు పెద్ద గాయాలు నుండి రక్షించు సాధనము.
- ❖ రహదారి నియమాలు మరియు నిబంధనలు పాటించడంలో విఫలమైన చోట జరిగెడి రోడ్డు ప్రమాదాలు, ఆ దేశ పురోగతి మరియు ఆర్థిక వ్యవస్థను ఎక్కువగా బాధించును.
- ❖ ట్రాఫిక్ సంకేతాలు రహదారిపై ట్రాఫిక్ యొక్క నిశ్శబ్ద చోదకునిగా పని చేస్తాయి.
- ❖ ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరి సంకేతాలు, హెచ్చరిక సంకేతాలు మరియు సమాచార సంకేతాలు అని మూడు రకములుగా వర్గీకరించిరి.
- ❖ ప్రతి దేశం రహదారి భద్రతా వారోత్సవాలను జరుపుకొంటుంది.
- ❖ మనం రహదారి భద్రతా విధులను, నియమాలను ఖచ్చితంగా పాటించి, దేశాన్ని కాపాడుదాం.



7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 219 09-01-2020 16:04:54

| పదకోశము | | | |
|---|---|---|---|
| 1. | పాదచారులు | రహదారిపై నడిచేవారు. | Pedestrians |
| 2. | మరణాలు | ప్రమాద మరణాలు | Fatalities |
| 3. | ఏకైక ఆధారం | కుటుంబ పోషకుడు / యజమాని | Breadwinner |
| 4. | తీవ్రమైన | తీవ్రంగా | Stringent |
| 5. | తాకిడి | ఢీకొనడం | Collision |
| 6. | సవరణ | సవరణ | Rectification |
| 7. | గుంతలు | రహదారిపై గుంటలు | Potholes |
| 8. | తప్పనిసరి | ఖచ్చితంగా | Mandatory |
| 9. | రోడ్డు ప్రక్కన అమర్చిన కాంక్రీట్ దిమ్మలు | వాహనాలను నిరోధించెడి కాంక్రీటు దిమ్మెలు | Bollards |
| 10. | ద్విచక్ర వాహనం వెనుక సీటు | ద్విచక్ర వాహనంలో వెనుక కూర్చొను వ్యక్తి | Pillion |

## మూల్యాంకనము

### I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము:

1. రహదారి భద్రత వర్తించెడి వారు
   అ) పాదచారులు ఆ) డ్రైవర్లు
   ఇ) ప్రజలు
   ఈ) రహదారులు ఉపయోగించే వారందరూ

2. రహదారి విపత్తులు ఒక దేశపు __ను బాధించును
   అ) అభివృద్ధి ఆ) జీవనము
   ఇ) ఆర్థికత్వము ఈ) పైవన్నియు

2. అనుమతి అనగా
   అ) వాహనము నడుపుటకు అనుమతి
   ఆ) సరకులను తీసుకెళ్లడానికి అనుమతి
   ఇ) డ్రైవర్ల అనుమతి పత్రము
   ఈ) వాహనముల అనుమతి పత్రము

4. రక్షా భద్రత
   అ) పాదచారులు ఆ) వాహనదారులు
   ఇ) కారు డ్రైవర్లు ఈ) ప్రయాణికులు

5. భారతదేశంలో రహదారి భద్రతా వారం మొదట జరుపుకున్న సంవత్సరం
   అ) 1947 ఆ) 1990
   ఇ) 1989 ఈ) 2019

K6H5H7

### II. ఖాళీలను పూరింపుము

1. రవాణాలో మనిషి కనుగొన్న అత్యంత ఉపయోగకరమైన ఆవిష్కరణ ________
2. మన జీవిత ప్రయాణంలో ________ ను ఉపయోగించడం అనివార్యం.
3. రోడ్లలో ఎక్కువ వాహనములు రద్దీ వల్ల ________ మరియు ________ కాలుష్యం ఏర్పడుతున్నది.
4. ________ కుటుంబానికి ఆదాయాన్ని సంపాదించేవారు
5. పై అవసర వైద్య సహాయం కోసం ________ నంబర్‌కు ఫోన్ చేయాలి.

### III. జతపరుచుము:

| | | |
|---|---|---|
| 1. | సమాచార సంకేతములు | ట్రాఫిక్ లైట్లు |
| 2. | జీబ్రా క్రాసింగ్ | ఇరుకైన మలుపు గుర్తు |
| 3. | తప్పనిసరి గుర్తులు | పెట్రోల్ బంక్ గుర్తు |
| 4. | హెచ్చరిక గుర్తులు | డ్రైవింగ్ లైసెన్స్ |
| 5. | చోదక అనుమతి పత్రం | పాదచారులు |



7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 220 09-01-2020 16:04:54

## IV. సరియైన ప్రకటన ఎన్నుకొనుము.

1. **ప్రకటన:** కార్ పూలింగ్ అనునది ఒకే రహదారిలో అనేకమంది కలిసి ఒకే వాహనము ఉపయోగించుట.

   **కారణము:** ఇది ఇంధనము, కాలము, డబ్బును ఆదా చేయును.

   అ) ప్రకటన సరి మరియు కారణము తప్పు
   ఆ) ప్రకటన మరియు కారణము రెండూ సరి
   ఇ) ప్రకటన తప్పు మరియు కారణము సరి
   ఈ) రెండూ తప్పు

2. **సరికాని దానిని గుర్తించుము**

   అ) కారు  ఆ) ట్రక్
   ఇ) టెంపో  ఈ) విమానం

3. **క్రింద ఇవ్వబడిన ప్రకటనలో సరైన ప్రకటనను గుర్తించుము.**

   అ) రహదారి భద్రత విద్య పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చడం వల్ల విద్యార్థులకు మరింత భారం ఎక్కువగును.
   ఆ) రోడ్లలో మట్టి వేయుట నిషేదించవలెను
   ఇ) చిన్న వయసు నుండే రహదారి భద్రత నియమాలు పాటించుట, భవిష్యత్తులో వారికి అలవాటుగా ఏర్పడును.

## V. ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానములిమ్ము.

1. వాహనములు నడుపునప్పుడు ఏర్పడు ఏకాగ్రత లోపాలు ఏవి?
2. వాహనాన్ని సురక్షితంగా నడపడానికి రెండు భద్రతా పద్ధతులు తెలుపుము.
3. రాత్రులందు వాహనమును నడుపుట సురక్షితం కాదు. ఎందులకు?
4. ఒక వ్యక్తి వాహనాన్ని నడపడానికి లైసెన్స్ ఎప్పుడు పొందుతాడు?
5. రహదారి భద్రత గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రసారమాధ్యమాలు ఏమి చేయాలి?

## VI. వివరముగా జవాబులను వ్రాయుము.

1. ఒక భారతీయుడు వాహనం నడపడానికి అవసరమైన పత్రాలు ఏవి?
2. రహదారి భద్రత విద్యను పాఠశాల పాఠ్యాంశంలో చేర్చవలసిన అవసరం ఏమి?
3. రహదారి భద్రతా నియమాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎలా నేర్పించవచ్చు?

## VII. అత్యున్నత శ్రేణి ఆలోచన ప్రశ్న

1. రహదారి భద్రతా నియమాలు తెలుసుకొన్న మీరు మీ తల్లిదండ్రులు, బంధువులు మధ్య ఎటువంటి ప్రభావం ఏర్పరుస్తారు?
2. చక్రం కనుగొనబడకపోతే, మన రవాణా ఎలా ఉండేది?

## కృత్యము

1. ట్రాఫిక్ గుర్తుల గురించి ఆల్బమ్ తయారు చేయుము.
2. ప్రజలలో రహదారి భద్రత గురించి అవగాహన ఏర్పరచుటకు నినాద వాక్యాల జాబితాను వ్రాయుము.
3. రహదారి భద్రతపై పోటీలు నిర్వహించండి.




7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 221 09-01-2020 16:04:54

అంతర్జాల కృత్యము

## రహదారి భద్రత

ఈ కృత్యం ద్వారా రహదారి భద్రత నియమాలు గురించి తెలుసుకొనవచ్చును.




**సోపానాలు :**

**సోపానం 1:** ఇవ్వబడిన URL లేదా QR కోడ్‌ను ఉపయోగించి ఈ కృత్యం కొరకు అంతర్జాలమునకు వెళ్ళండి.

**సోపానం 2:** తెరపై కనిపించే అంతరాల పుటలో ప్లే బటన్‌ను క్లిక్ చేసి ఏదైనా ఒకదానిని ఎంచుకొనుము.


**సోపానం 3:** క్రీడా కృత్యము (గేమ్ పేజ్) తెరపై కనబడును.

**సోపానం 4:** URBAN లేదా RURAL (గ్రామ/ పట్టణ) భాగాన్ని ఎంచుకొనుము. ఇచ్చిన సూచనలను అనుసరించి ఆట ప్రారంభించండి.

**సోపానం5:** గమ్యాన్ని సురక్షితంగా చేరడానికి సరియైన మార్గం A లేదా B అని ఎంచుకోండి.




సోపానం 1




సోపానం 2



సోపానం 3

రహదారి భద్రత Web URL:

https://www.think.gov.uk/games/take_the_lead/take_the_lead.html

*పటములు సూచన కొరకు మాత్రమే

B352_7_SOCIAL_EM




7th Std - Social Science Term III Civics Uni 3 EM.indd 222 09-01-2020 16:04:55

# అర్థశాస్త్రము

# Economics

## అధ్యాయము -1

# పన్ను మరియు దాని ప్రాముఖ్యత




### అభ్యసన లక్ష్యాలు

- ❖ పన్ను విధింపు, పన్ను విధింపు సూత్రాలు మరియు పన్ను విధింపు రకాలను గురించి తెలుసుకొనుట.
- ❖ పన్ను యొక్క ప్రాముఖ్యత మరియు పన్ను రకములను తెలుసుకొనుట.
- ❖ పన్నుల ఆవశ్యకత మరియు ప్రజాసంక్షేమమును గురించి తెలుసుకొనుట.

C1Q9L4

*இயற்றலும் ஈட்டலுங் காத்தலும் காத்த*
*வகுத்தலும் வல்ல தரசு.* – ***திருவள்ளுவர்***

*"It was only for the good of his subjects that he collected taxes from them, just as the Sun draws moisture from the Earth to give it back a thousand fold"*

**– Kalidas**

## పరిచయము

సమాజ సంక్షేమము కొరకు అనేక రకములైన విధులను నిర్వర్తించుటకు ప్రభుత్వమునకు ఆదాయము అవసరమగుచున్నది. ఆధునిక ప్రభుత్వాలు అనేక రకములైన ఆదాయ వనరులను కలిగి ఉన్నాయి. వీటిలో పన్నులు, ఫీజులు, ధరలు, ప్రత్యేక అంచనా మరియు లాటరీ పథకం మొదలైనవి. ప్రధానమైన ఆదాయ వనరులు ఇతర దేశములవలె భారతదేశ ఆదాయములో పన్నులు చాలా ముఖ్యమైన పాత్రను పోషించుచున్నది.

## పన్ను విధింపు

సుంకము మరియు పన్ను విధించు అధికారం సాధారణంగా ప్రభుత్వానికి ఉంటుంది. పన్ను విధింపు అనే పదం ఆదాయం నుండి లభించెడి మూలధన లాభాలు మొదలుకొని, ఆస్తి పన్నుల వరకు అన్ని రకాల అనైచ్ఛిక సుంకాలకు వర్తిస్తుంది. పన్ను విధించడం అనునది నామవాచకము లేదా క్రియ అయినప్పటికీ దీనిని సాధారణంగా ఒక చర్యగా సూచిస్తారు. ఫలిత ఆదాయాన్ని సాధారణంగా పన్నులు అందురు.

## పన్నులు

పన్నులు చెల్లించు వారు ప్రత్యక్షముగా ఎటువంటి ప్రత్యామ్నాయము లేక ప్రతిఫలమును ఎదురు చూడకుండా తప్పనిసరిగా ప్రభుత్వానికి చెల్లించునదే పన్ను అగును. ప్రొఫెసర్ సెలిగ్మాన్ ప్రకారం ప్రత్యేక ప్రయోజనాల గురించి ప్రస్తావించకుండా ఉమ్మడి ప్రయోజనాలకు అయ్యే ఖర్చులను తగ్గించడానికి, ఒక వ్యక్తి నుండి ప్రభుత్వానికి అందెడి తప్పనిసరి ఆర్థిక సహకారమే పన్నులు" అని నిర్వచించబడినది.



7th Std - Social Science Term III Eco Unit 1.indd 224 09-01-2020 16:13:44

## పన్నులు ఎందుకు చెల్లించవలెను?





ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉంది. మొత్తము పన్ను ద్రవ్యము ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది. పన్నులు ఏ విధంగా ఖర్చు చేయాలి మరియు బడ్జెట్‌ను ఏ విధంగా నిర్వహించాలో ప్రభుత్వం నిర్ణయిస్తుంది. పన్ను చెల్లింపు ఐచ్ఛికం కాదు. ఒక వ్యక్తి ఆదాయపు పన్ను విభాగము క్రింద ఏదైనా ఆదాయం పొందిన యెడల ఆ వ్యక్తి పన్ను చెల్లించవలెను. పన్నులు చెల్లించుట ప్రతి పౌరుని కర్తవ్యము. అధికంగా పన్నులు సేకరించుట ద్వారా ప్రభుత్వము ఎక్కువ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది.

## పన్ను విధింపు సూత్రాలు

**ఆడమ్ స్మిత్** యొక్క పన్ను విధింపు సూత్రాలు లేదా పన్ను విధింపు నియమాలు ఇప్పటికీ ఆధునిక రాజ్యాల పన్ను విధింపు నిర్మాణానికి ఆధారంగా ఉన్నవి.

ఆడమ్ స్మిత్ యొక్క నాలుగు పన్ను విధింపు నియమాలు

1. సమతా నియమము
2. నిశ్చయతా నియమము
3. సౌకర్య నియమము
4. మిత వ్యయ నియమము



**1. సమతా నియమము :(Canon of Equality)** ప్రజల ఆర్థిక సామర్థ్యానికి తగినట్లు పన్ను చెల్లించే విధంగా ప్రభుత్వం పన్నులు విధించవలెను. ఇది సమానమైన పన్ను అని అర్థము కాదు. అయితే, పన్ను యొక్క భారము న్యాయముగాను మరియు అనుకూలంగాను ఉండవలెను.

**2. నిశ్చయతానియమము (Canon of Certainty) :** నిశ్చయతా పన్ను చెల్లింపుదారులకు పన్నుల వ్యయములపై విశ్వాసాన్ని సృష్టిస్తుంది, మరియు ఆర్థిక సంక్షేమాన్ని పెంచుతుంది. ఎందుకనగా ఇది అన్ని ఆర్థిక వ్యర్థాలను నివారించును.


**3. సౌకర్య నియమము (Canon of Convenience) :** పన్ను విధింపు మరియు సేకరణలో పన్ను చెల్లింపుదారులకు తగిన అవకాశాన్ని కల్పించవలెను. పన్ను చెల్లింపుదారులు, పన్ను చెల్లింపుల వలన తక్కువగా మాత్రమే బాధింపబడుతున్నారనెడి విషయాన్ని ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి.

**4. మిత వ్యయ నియమము (Canon of Economy) :** సేకరించిన పన్నులలో సాధ్యమైనంత తక్కువ డబ్బును ఖర్చు చేయాలి. సేకరించిన మొత్తాన్ని ప్రభుత్వం ఖజానాలో జమ చేయవలెను.

## పన్ను విధింపు

పన్ను విధింపు మూడు రకాలుగా జరుగును. అవి:

1. **అనుపాత పన్ను (Proportional Tax)**
2. **పురోగమన పన్ను (Progressive Tax)**
3. **తిరోగమన పన్ను (Regressive Tax)**




పన్నుల రకములు

**అనుపాత పన్ను** అనునది ఆదాయ పరిమాణముతో సంబంధం లేకుండా పన్ను రేటు సమానంగా ఉంటుంది. పన్ను విధింపు మొత్తము ఆదాయానికి సమాన నిష్పత్తిలో మార్చబడును.

పన్నురేటు ఆదాయముపై 5%. అనుకొందాం. X అనునతని ఆదాయము రూ. 1,000, అయిన అతను 50 రూపాయలు పన్ను చెల్లించవలెను. B అనునతని ఆదాయము రూ. 5,000 అయిన అతను 50 రూపాయలు పన్నును చెల్లించాలి. సంక్షిప్తంగా అనుపాత పన్ను, పన్ను విధించిన వ్యక్తుల సాపేక్ష ఆర్థిక స్థితిని మార్చదు.

**పురోగమన పన్ను** అనునది ఒక వ్యక్తి యొక్క ఆదాయం పెరుగుతున్నచో పన్ను రేటు కూడా పెరుగుతుంది. ఒక సంవత్సరానికి రూ. 1000 ఆదాయం ఉన్న ఒక వ్యక్తి 10% వంతున రూ. 100, ఒక సంవత్సరానికి రూ. 10,000 ఆదాయమున్న ఒక వ్యక్తి 25% వంతున రూ. 2,500 మరియు సంవత్సరానికి ఒక లక్ష ఆదాయం ఉన్న ఒక వ్యక్తి 50% వంతున రూ. 50,000 పన్నుగా చెల్లిస్తారు.

**తిరోగమన పన్ను:** అధికంగా ఆదాయము పొందు ప్రజలపై కాకుండా; తక్కువ ఆదాయం కలిగిన ప్రజలపై అధిక పన్నులు విధించుటను "తిరోగమన పన్ను" అని అంటారు. ఇది పురోగమన పన్నుకు పూర్తి విరుద్ధము.

## పన్ను యొక్క ప్రాముఖ్యత

పన్నులు లేకుండా ప్రభుత్వాలు సమాజాల యొక్క డిమాండ్లను తీర్చలేవు. పన్నులు కీలకమైనవి. ఎందుకనగా ప్రభుత్వాలు ఈ డబ్బును సేకరించి, క్రింద సూచింపబడిన సామాజిక పథకాలకు పెట్టుబడిగా ఉపయోగిస్తాయి.

### 1. ఆరోగ్యము

పన్నులు లేకుండా, ఆరోగ్య రంగానికి ప్రభుత్వ సహకారం వీలుకాదు. సామాజిక ఆరోగ్య సంరక్షణ, వైద్య పరిశోధన, సామాజిక భద్రత మొదలైన ఆరోగ్య సేవలకు పన్నుల నిధులు సమకూర్చబడును.



ఆరోగ్యము

### 2. విద్య

పన్నుల (నిధులను) స్వీకరించు రంగాలలో విద్య ఒకటి. మానవ వనరుల మూలధన అభివృద్ధికి ప్రభుత్వాలు చాలా ప్రాముఖ్యతను ఇస్తున్నాయి. ఈ అభివృద్ధిలో విద్య కేంద్ర బిందువుగా ఉన్నది.



విద్య

### 3. పరిపాలన

దేశ వ్యవహారాలు సజావుగా సాగడంలో పరిపాలన కీలకమైన అంశము. అసమర్థ పరిపాలన వలన దేశ ఆర్థికవృద్ధి మొత్తం కుంటుబడును. సమర్థవంతమైన పరిపాలన వలన సేకరించిన నిధి దేశ పౌరులకు ప్రయోజనంగా వినియోగింపబడుచున్నది.



డిజిటల్ ఇండియా

### 4. మౌలిక సదుపాయాల కల్పన, రవాణా, గృహ నిర్మాణం మొదలైన ఇతర ముఖ్యమైన రంగాలు.

సామాజిక పథకాలతోపాటు ప్రభుత్వాలు పన్నుల నుండి సేకరించిన నిధిని భద్రత, శాస్త్రీయ పరిశోధన, పర్యావరణ సంరక్షణ మొదలగు కీలక రంగాలకు వినియోగించెదరు.

పింఛను, నిరుద్యోగ భృతి, శిశు సంరక్షణ మొదలైన ప్రజా సంక్షేమ పథకాలకు కొంత నిధి కేటాయించబడుచున్నది. పన్నులు ఒక దేశం యొక్క ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేయును.



7th Std - Social Science Term III Eco Unit 1.indd 226 09-01-2020 16:13:45

పన్నులు సాధారణంగా ఒక దేశం యొక్క స్థూల జాతీయోత్పత్తికి (GDP) సహకరించును.



శాస్త్రీయ పరిశోధన




పర్యావరణ పరిరక్షణ

## పన్ను రకములు

ఆధునిక కాలంలో పన్నులను రెండు రకములుగా విభజింపవచ్చును. అవి;


1. ప్రత్యక్ష పన్ను; (Direct Tax)
2. పరోక్ష పన్ను (Indirect Tax)




## ప్రత్యక్ష పన్ను

ఒక వ్యక్తి లేదా సంస్థ ప్రత్యక్ష పన్నును నేరుగా పన్ను విధింపు సంస్థకు చెల్లించును.

ఉదాహరణకు స్థిరాస్థి పన్ను, వ్యక్తిగత ఆస్తి పన్ను,ఆదాయ పన్ను లేదా నిశ్చయాలతో సహా వివిధ ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి పన్ను చెల్లింపుదారుడు ప్రత్యక్ష పన్నును చెల్లించును..




ఆదాయ పన్ను

**మీకు తెలుసా?**

కేంద్ర ఆదాయ మండలి చట్టము 1963 ప్రకారం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి, (CBDT) ప్రత్యక్ష పన్నుల కొరకు కేంద్ర ఆదాయ మండలి నుండి విభజింపబడినది.

## ప్రత్యక్ష పన్నులకు కొన్ని ఉదాహరణలు

### కార్పొరేట్ పన్ను




కార్పొరేట్ పన్ను

ఇది వ్యాపార సంస్థలు మరియు కంపెనీల లాభాలపై విధించబడును. రాయల్టీలు, వడ్డీ, భారతదేశంలో ఉన్న మూలధన ఆస్తుల అమ్మకం, సాంకేతిక సేవల రుసుము మరియు లాభాదాయాలపై కార్పొరేట్ పన్ను విధింపబడును.



7th Std - Social Science Term III Eco Unit 1.indd 227 09-01-2020 16:13:46

**సంపద పన్ను (Wealth Tax)**




ఇది ఆస్తి విలువను బట్టి వ్యక్తుల ఆస్తులపై విధించబడును. అదే విధముగా ప్రతి సంవత్సరం దాని యొక్క మార్కెట్ విలువపై పన్ను విధించబడును.

**బహుమతి పన్ను (Gift Tax)**



బహుమతి విలువను బట్టి బహుమతి పొందినవారు బహుమతి పన్నును ప్రభుత్వమునకు చెల్లించెదరు.

**స్థిరాస్తి పన్ను (ఆస్తి పన్ను)**



ఆస్తి పన్ను

వారసత్వముగా సంక్రమించిన ఆస్తిపై విధించబడునది ఆస్తి పన్ను. పన్నుల చెల్లింపును నివారించడం మంచిది కాదు. వ్యక్తుల ఆదాయము మరియు ఆస్తులపై ప్రభుత్వం ప్రత్యక్షపన్ను విధించును.

**పరోక్ష పన్ను**




పన్ను చెల్లించాల్సిన బాధ్యత ఒక వ్యక్తిపై ఉండి, ఆ పన్ను భారం మరొక వ్యక్తిపై పడిన యెడల, ఈ రకమైన పన్నును పరోక్ష పన్ను అంటారు. పరోక్ష పన్ను అనునది ఒక వ్యక్తి యొక్క పన్ను భారాన్ని ఇతరులపై మోపడం.

**సేవా పన్ను (Service Tax)**




సేవా నిబంధనలకు అనుగుణంగా సేవా పన్ను విధింపబడును. ఈ పన్నును సేవాగ్రహీతల నుండి సేకరించి, కేంద్ర ప్రభుత్వానికి చెల్లించెదరు.

**విక్రయ పన్ను లేదా విలువ ఆధారిత పన్ను**

ఇది వస్తువుల అమ్మకముపై విధించు పరోక్ష పన్ను. దీనిని చెల్లించాల్సిన బాధ్యత దుకాణాదారునిది.



7th Std - Social Science Term III Eco Unit 1.indd 228 09-01-2020 16:13:47




కానీ ఆ పన్ను యొక్క భారమును కొనుగోలుదారుడు భరించాల్సి వస్తుంది. దుకాణదారుడు కొనుగోలుదారుడి నుండి పన్ను మొత్తాన్ని తాను విక్రయించే వస్తువుల ధరలతో చేర్చి పుచ్చుకొనును.

**ఉత్పత్తి సుంకం (Excise Duty)**




ఇది వస్తువుల ఉత్పత్తి దారునిచే చెల్లించబడును. అతడు దానిని టోకు (wholesalers) వ్యాపారులు మరియు చిల్లర వ్యాపారుల నుండి మరల పొందెదరు. భారతదేశంలో ఈ పన్ను కేంద్ర ప్రభుత్వముచే విధించబడును.

**వినోదపు పన్ను**


వినోదానికి సంబంధించిన లావాదేవీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి పన్నులు విధించును. ఉదాహరణకు సినిమా టికెట్లు, వీడియో గేమ్ ఆర్కేడ్లు, వేదిక ప్రదర్శనలు, ప్రదర్శనలు, వినోద ఉద్యానవనములు మరియు క్రీడలకు సంబంధించిన కార్యకలాపాలు మొదలైనవి.




**వస్తువులు మరియు సేవల పన్ను (GST)**




వస్తువులు మరియు సేవల పన్ను అనునవి వస్తువులు మరియు సేవల అమ్మకము, తయారీ మరియు ఉపయోగంపై విధించే పన్ను. ఈ పన్ను మొత్తం ఆర్థిక వృద్ధిని సాధించాలనే ఉద్దేశ్యంతో జాతీయ స్థాయిలో సేవలు మరియు వస్తువులపై విధించబడును. వస్తువులు మరియు సేవలపై కేంద్రము మరియు రాష్ట్రములు విధించే పరోక్ష పన్నుకు బదులుగా జి.ఎస్.టి పన్నులు ప్రత్యేకంగా రూపొందించబడినది.



## జి.ఎస్.టి పరిచయం

**మునుపటి పరోక్ష పన్ను నిర్మాణము మరియు దాని సమస్యలు:**

జాతీయ పన్నుల చరిత్ర పురాతన కాలమునకు చెందినది. కౌటిల్యుడు వ్రాసిన అర్థశాస్త్రము ప్రకారం, ప్రాచీన కాలంలో పన్నులను, నగదుగాను మరియు వస్తు రూపముగాను సేకరించిరి. పరోక్ష పన్నుల యొక్క ఆధునిక చరిత్ర 20వ శతాబ్దం ప్రారంభంలో ఉప్పు, చక్కెర, మోటారు ఇంధనము మొదలైన వాటిపై కేంద్ర వ్యాపార సుంకము విధించినప్పటి నుండి మొదలవుతుంది. క్రమంగా కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ పరిధి విస్తరించెను. స్వాతంత్ర సమయంలో, జాతీయ స్థాయిలో కేంద్ర వ్యాపార సుంకము మరియు రాష్ట్ర స్థాయిలో అమ్మకపు పన్నుల విధానం వ్యాపించి ఉన్నది. సుదీర్ఘ ప్రయత్నాలు మరియు సవరణల తరువాత, 2003 లో భారతదేశంలోని హర్యానాలో మొట్టమొదటిసారిగా వ్యాట్ (VAT) ప్రవేశ పెట్టబడినది. ఆ తరువాత, 2005వ సంవత్సరంలో పంజాబ్, చండీగర్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ మరియు ఢిల్లీతో సహా 24 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలలో వ్యాట్ ప్రవేశపెట్టబడినది. పన్ను విధింపులో ముందున్న అమ్మకపు పన్ను కంటే వ్యాట్ ఒక పెద్ద అభివృద్ధియగును. అయితే, వస్తువులు మరియు సేవల పన్ను (జి.ఎస్.టి) అనునది దేశ పన్నుల విధింపులో ఒక గుర్తించదగిన ప్రత్యామ్నాయము మరియు పన్నుల వ్యవస్థలో ఆహ్వానించదగిన ముందడుగు. తొలుతగా ఇది భారతదేశమంతటా ఒకే పన్ను వ్యవస్థగా ఉంటుందని చెప్పబడింది. అయితే జి.ఎస్.టి పన్ను 1 జూలై 2017 నుండి భారతదేశమంతటా ప్రవేశపెట్టబడినది. ఈ విధంగా **ఒకే పన్ను, ఒకే మార్కెట్** మరియు **ఒకే దేశము** అను నినాదముతో జాతీయ ఆర్థిక సమాఖ్యతను రూపొందించింది.

మనము కొనుగోలు చేయు ప్రతి వస్తువు మరియు సేవలపై విధించే పన్నును వస్తువులు మరియు సేవల పన్ను (జి.ఎస్.టి) అని అందురు. ఇది రెండు విధములుగా విభజింపబడినది. అది కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను (CGST), రాష్ట్ర వస్తువులు మరియు సేవల పన్ను (SGST), ఇది పారదర్శక పన్ను. మీరు కొనుగోలు చేసిన ఉత్పత్తులకు రసీదు లభించినట్లయితే ఈ క్రింది సమాచారాన్ని కనుగొందురు.

| | | | |
|---|---|---|---|
| ఉత్పత్తి విలువ | = రూ. 100 | ఎస్.జి.ఎస్.టి 9% | = రూ. 9 |
| సి.జి.ఎస్.టి 9 % | = రూ. 9 | మొత్తము | = రూ. 118 |

రసీదులో జి.ఎస్.టి 18% అయిన, దీనిని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు 9% వంతున సమానంగా విభజింపబడినది. అందువలన రూ. 9 తమిళనాడు ప్రభుత్వమునకు, మరో రూ. 9 కేంద్ర ప్రభుత్వమునకు చేరుతుంది.

తమిళనాడులోని ఒక అమ్మకపుదారుడు ఇతర రాష్ట్రములోని ఒక కొనుగోలుదారునికి ఒక వస్తువుని విక్రయించిన, (ఉదాహరణకు కర్ణాటక) దానిని అంతర్రాష్ట్ర వాణిజ్యము అని అందురు. అంతర్రాష్ట్ర వాణిజ్యములో రసీదు ఈ క్రింది విధముగా ఇవ్వబడినది.

| | |
|---|---|
| ఉత్పత్తి విలువ | = రూ. 100 |
| ఐ.జి.ఎస్.టి 18 % | = రూ. 18 |
| మొత్తము | = రూ. 118 |

కేంద్ర ప్రభుత్వానికి రూ. 18 చెందుతుంది.కేంద్ర ప్రభుత్వం ఇందులో రూ. 9 తీసుకొని రూ. 9ను కర్ణాటక ప్రభుత్వానికి పంపును.



7th Std - Social Science Term III Eco Unit 1.indd 230 09-01-2020 16:13:48

పన్ను రేటును ఐదు స్థాయిలుగా (Slabs) నిర్ణయించిరి. అవి: 0 శాతము, 5 శాతము, 12 శాతము, 18 శాతము మరియు 28 శాతము. జి.ఎస్.టి ని కేంద్ర ప్రభుత్వము సేకరించినప్పటికి, పెట్రోలియం ఉత్పత్తులు, మద్యపానీయాలు, విద్యుత్ శక్తిపై పన్నులను రాష్ట్ర ప్రభుత్వం వేరుగా సేకరించుచున్నది, కాయగూరలు, ఆహార ధాన్యములు వంటి నిత్యావసర వస్తువులపై జి.ఎస్.టి పన్ను మినహాయించబడినది.

**రహదారి పన్ను మరియు దారి సుంకం**



ప్రభుత్వము అభివృద్ధి చేసిన మౌలిక సదుపాయాలను ఉపయోగించుట కొరకు మీరు తరచుగా చెల్లించే పన్నును రహదారి పన్ను అని అంటారు. ఉదాహరణకు రహదారులు మరియు వంతెనలు. ఒక నిర్దిష్ట పథకము మరియు ప్రాథమిక నిర్వహణ కొరకు ఈ పన్నులను చాలా తక్కువ మొత్తముగా వసూలుచేస్తారు.

**స్వచ్ఛ భారత్**



భారత ప్రభుత్వముచే విధించబడిన సుంకము. ఈ పథకం, 15 నవంబర్ 2015 నుండి ప్రారంభించబడినది. పన్ను పరిధిలోకి వచ్చే అన్ని సేవలకు ఈ పన్ను 0.5% గా ఉన్నది. ప్రస్తుత కాలంలో సేవా పన్నుల కంటే స్వచ్ఛ భారత్ సుంకము అధికంగా విధించబడెను.

**ప్రత్యక్ష పన్ను మరియు పరోక్షపన్ను మధ్య గల వ్యత్యాసాలు**

| ప్రత్యక్ష పన్ను | పరోక్ష పన్ను |
|---|---|
| పన్ను చెల్లింపుదారులకు భారాన్ని బదిలీ చేయలేము | సులభంగా మరొక వ్యక్తికి బదిలీ చేయవచ్చును |
| వ్యక్తిగత ఆదాయం మరియు కార్పొరేట్ ఆదాయంపై పన్ను విధించబడును | వివిధ వస్తువులు మరియు సేవలపై పన్ను విధించబడును |
| ప్రత్యక్ష పన్నుకు ద్రవ్యోల్బణం ఒత్తిడి లేదు | ఈ పన్నులో ద్రవ్యోల్బణ ఒత్తిడి ఉన్నది |
| ప్రత్యక్ష పన్నుల్లో ప్రభావము మరియు సంఘటనలు ఒకే విధంగా ఉండును | పరోక్ష పన్నుల్లో ప్రభావము మరియు సంఘటనలు భిన్నంగా ఉన్నది. |
| ప్రత్యక్ష పన్ను తక్కువ సరళమైనది | పరోక్ష పన్ను ఎక్కువ సరళమైనది. |

## పన్నుల ఆవశ్యకత మరియు ప్రజల సంక్షేమము

ఆదాయమును పెంచు ఉద్దేశంతో పన్నులను విధించుచున్నారు, ప్రభుత్వానికి ఆదాయ నిధులను సేకరించడం లేదా ధరలను మార్చడం పన్ను విధింపు లక్ష్యంగా ఉన్నది. రాష్ట్రాలు మరియు ప్రజా పరిపాలనా శాఖలు అనేక రకాల సామాజిక సంక్షేమ కార్యకలాపాలను నిర్వహించడానికి పన్నుల ద్వారా సేకరించిన డబ్బును ఉపయోగించెదరు.

రవాణా, పారిశుద్ధ్యం, ప్రజా భద్రత, విద్య, ఆరోగ్య సంరక్షణ సైనిక శాస్త్రీయ పరిశోధన, సంస్కృతి మరియు కళలు, ప్రజా పనులు, ప్రజా భీమా మరియు ప్రభుత్వ కార్యకలాపాల ఖర్చులు మొదలైనవి ఇందులో



7th Std - Social Science Term III Eco Unit 1.indd 231 09-01-2020 16:13:48

కలవు. పన్నులు పెంచే ప్రభుత్వ సామర్థ్యాన్ని, ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం (Fiscal capacity) అందురు.

పన్ను ఆదాయానికన్నా ఖర్చులు ఎక్కువైన యెడల ప్రభుత్వము అప్పులను కూడబెట్టుకొనును. పన్నులలో కొంత భాగం ముందున్న అప్పులకు ఉపయోగించును. ప్రభుత్వాలు సంక్షేమము మరియు ప్రజా సేవలకు ఈ పన్నులను ఉపయోగించెదరు. ఈ సేవల్లో విద్య, వృద్ధాప్య ఫించను, నిరుద్యోగభృతి మరియు ప్రజా రవాణా మొదలైనవి కలవు. శక్తి, నీరు మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థ మొదలైనవి సాధారణ ప్రజాపాలనాంశాలు.



'చార్టు' యొక్క ప్రతిపాదనల ప్రకారం డబ్బు యొక్క జాబితా సృష్టింపబడుచున్నది. ప్రభుత్వము కాగితపు డబ్బును జారీ చేయునంత కాలం ప్రభుత్వ ఆదాయానికి పన్నులు అవసరం లేదు. ద్రవ్య స్థిరత్వాన్ని నిర్వహించు ఉద్దేశంతో పన్నులు విధించబడును. సంపద పంపిణీకి సంబంధించి ప్రజా విధానాన్ని వ్యక్తపరచడం, కొన్ని పరిశ్రమలు లేదా జనాభా సమూహాలను ప్రోత్సహించడం లేదా రహదారులు లేదా సామాజిక భద్రత వంటి కొన్ని ప్రజాహిత ఖర్చులను విభజించడం వంటివి పన్ను విధింపు ఉద్దేశమగును.

## సారాంశం

❖ పన్నులు విధించే అధికారం సాధారణంగా ప్రభుత్వానికి ఉంటుంది. పన్ను విధింపు అనే పదం ఆదాయం నుండి మూలధన లాభాలు, ఆస్తి పన్నుల వరకు అన్ని రకాల అనైచ్ఛిక పన్నులకు వర్తిస్తుంది.

❖ పన్నులు చెల్లించువారు ప్రత్యక్షంగా ఎటువంటి ప్రత్యామ్నాయము లేదా ప్రతిఫలమును ఎదురుచూడకుండా తప్పనిసరిగా ప్రభుత్వానికి చెల్లించునదే పన్ను అగును.

❖ అనుపాత పన్ను అనునది ఆదాయ పరిమాణముతో సంబంధం లేకుండా పన్ను రేటు సమానంగా ఉంటుంది.

❖ దేశ వ్యవహారాలు సజావుగా సాగడంలో పరిపాలన కీలకమైన అంశం.

❖ ఒక వ్యక్తి ప్రత్యక్ష పనులను నేరుగా పన్ను విధింపు సంస్థకు చెల్లించును. పన్ను భారాన్ని బదిలీ చేయలేము.

❖ ఆస్తిపన్ను వారసత్వంగా వచ్చిన ఆస్తులపై సేకరించబడును. పన్నుల చెల్లింపును నివారించటం మంచిది కాదు.

❖ పరోక్ష పన్ను అనేది సులభంగా మరొక వ్యక్తికి బదిలీ చేయవచ్చును.

❖ వ్యాపార పన్ను భారతదేశంలో కేంద్ర ప్రభుత్వంచే విధించబడును.

❖ వస్తువులు మరియు సేవల పన్ను అన్నది వస్తువులు మరియు సేవల అమ్మకము, తయారీ మరియు ఉపయోగంపై విధించే పన్ను.

❖ ఆదాయమును పెంచు ఉద్దేశంతో పన్నులను విధించుచున్నారు. డిమాండ్‌ను ప్రభావితం చేయడానికి నిధులను సేకరించడం లేదా ధరలను మార్చడం లక్ష్యంగా ఉన్నది. చరిత్రలో రాష్ట్రాలు మరియు పాలనా సంస్థలు అనేక విధులను నిర్వహించడానికి పన్నుల ద్వారా సేకరించిన డబ్బును ఉపయోగించెదరు.

## పరిశీలనా గ్రంథాలు


1. *Public Finance,* Tyagi.
2. *Public Finance,* H.L. Bhatia.
3. *Direct Taxes,* V.K. Singhania.
4. htt:\\www.GST.in.

## పదకోశము

| | | | |
|---|---|---|---|
| 1. | సమానత్వం | సమానమైన అవకాశము | Equality |
| 2. | సౌలభ్యం | కష్టం లేకుండా ఒక ప్రక్రియలో కొనసాగడం | Convenience |
| 3. | అనుపాత | సమానమైన | Proportional |
| 4. | తిరోగమన పన్ను | తక్కువ ఆదాయదారుల నుండి ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయడం | Regressive |
| 5. | వారసత్వం | వారసత్వముగా సంక్రమించినది | Inherited |
| 6. | పేరుకుపోవడం | సేకరించడం | Accumulate |
| 7. | ఆర్థికసాయం | మాణ్యము / రాయితీ | Subsidize |
| 8. | హింసించు | మత, రాజకీయ విశ్వాసాలచే వ్యక్తిగతంగా లేదా సామూహికంగా బాధించుట | Persecution |

## మూల్యాంకనము

### I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.:

1. పన్నులు ____________ చెల్లింపులు.
   అ) స్వచ్ఛంద
   ఆ) నిర్బంధ
   ఇ) స్వచ్ఛంద మరియు నిర్బంధ
   ఈ) పైవేవీకావు

B7Q3Q2

2. పన్నుల సేకరణలో సాధ్యమైనంత తక్కువ డబ్బు ఖర్చు చేయుటను ____________ అందురు.
   అ) సమతా నియమము
   ఆ) నిశ్చయతా నియమము
   ఇ) ఆర్థిక వ్యవస్థ నియమము
   ఈ) సౌకర్య నియమము

3. పురోగమన పన్నుకు విరుద్ధముగా ఉండు పన్ను విధానము ____________ పన్ను
   అ) మిత పురోగమన ఆ) అనుపాత
   ఇ) తిరోగమన ఈ) పైవేవీకావు

4. ఆదాయ పన్ను ఒక ____________
   అ) ప్రత్యక్ష పన్ను ఆ) పరోక్ష పన్ను
   ఇ) పత్యక్ష మరియు పరోక్ష పన్ను
   ఈ) మిత పురోగమన పన్ను

5. సేవా కేటాయింపులో పెంచబడు పన్ను ______
   a) సంపద పన్ను ఆ) కార్పొరేట్ పన్ను
   ఇ) సంపద పన్ను ఈ) సేవ పన్ను

### II. ఖాళీలను పూరించుము.:

1. ____________ అను పదమును సాధారణంగా ప్రభుత్వము పన్నులు విధించునప్పుడు వాడబడును.
2. ____________ అను పద్ధతిలో ఆదాయ పరిమాణముతో సంబంధం లేకుండా పన్ను రేటు సమానంగా ఉంటుంది.
3. బహుమతి విలువను బట్టి బహుమతి పొందిన వారు ____________ ను ప్రభుత్వమునకు చెల్లించవలెను.
4. పన్ను చెల్లింపుదారులు ____________ భారమును బదిలీ చేయలేరు.
5. పరోక్ష పన్ను ____________ సరళత్వమును కలిగి ఉండును.

### III. జతపరుచుము.

| | | |
|---|---|---|
| 1. పన్ను సూత్రాలు | – | ప్రత్యక్ష పన్ను |
| 2. ఆస్తి పన్ను | – | వస్తుసేవల పన్ను |
| 3. ఎక్సైజ్ పన్ను | – | ఆడమ్ స్మిత్ |
| 4. 01.07.2017 | – | తక్కువ సరళత్వం కలది |
| 5. ప్రత్యక్ష పన్ను | – | పరోక్ష పన్ను |



7th Std - Social Science Term III Eco Unit 1.indd 233 09-01-2020 16:13:48

## IV. సంబంధం లేని దానిని కనుగొనుము:

1. క్రింది వాటిలో పరోక్షపన్ను కానిది ఏది?
   అ) సేవా పన్ను
   ఆ) విలువ ఆధారిత పన్ను (VAT)
   ఇ) ఎస్టేటు సుంకము
   ఈ) ఎక్సైజ్ సుంకం

## V. సరియైన దానిని కనుగొనుము. :

1. క్రింది వానిలో ప్రత్యక్ష పన్ను ఏది?
   అ) సేవా పన్ను ఆ) ఆస్తి పన్ను
   ఇ) అమ్మకపు పన్ను ఈ) పురోగమన పన్ను

## VI. క్లుప్తముగా జవాబులిమ్ము:

1. "పన్ను" అను పదమును నిర్వచింపుము.
2. పన్ను ఎందుకు విధించబడుచున్నది?
3. పన్ను విధింపు రకాలను తెలిపి, సంబంధిత చిత్రమును గీయుము.
4. పన్ను ముఖ్యత్వమును ఏదైనా మూడింటిని తెలుపుము.
5. పన్ను రకములేవి? వాటిని జాబితా చేయుము.
6. బహుమతి పన్ను మరియు సేవా పన్నులపై ఒక లఘు వ్యాఖ్యను వ్రాయుము.
7. వస్తువులు మరియు సేవల పన్ను (జి.ఎస్.టి) అనగానేమి?
8. ప్రత్యక్ష మరియు పరోక్ష పన్ను మధ్య గల భేదములను తెలుపుము.

## VII. విపులముగా జవాబులివ్వండి:

1. పన్ను విధింపు సూత్రములను క్లుప్తముగా వ్రాయుము.
2. పన్ను విధింపు రకములను వివరింపుము.
3. పన్నుల ముఖ్యత్వమును తెలుపుము.
4. ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులను ఉదాహరణలతో వివరింపుము.
5. ప్రజా శ్రేయస్సుకు పన్నులు ఎందుకు అవసరం? వివరించుము.

## VIII. కృత్యము మరియు ప్రాజెక్టు

1. విద్యార్థులను సమీపంలోని పచారి దుకాణమునకు వెళ్ళమని చెప్పి, వస్తువులు మరియు సేవా పన్నును గురించి తెలుసుకొనునట్లు చేయుట. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వస్తువులు మరియు సేవల పన్నును గురించి చర్చించెదరు.
2. ఉపాధ్యాయుడు, "పన్ను అనగానేమి? మనం ఎందుకు పన్ను చెల్లించవలెను? మరియు ప్రభుత్వము ఈ పన్నులను ప్రజా శ్రేయస్సుకై ఏ విధంగా ఉపయోగించును?" అను అంశములపై విద్యార్థులను ఒక వ్యాసం వ్రాయమని అడుగును.

## IX. జీవన నైపుణ్యాలు :

1. ఉపాధ్యాయుడు మరియు విద్యార్థులు కలిసి పన్ను మరియు దేశ అభివృద్ధిలో పన్ను యొక్క ప్రాముఖ్యతను గురించి చర్చించెదరు.

# Social Science – Class VII – Term III – Telugu Medium

## List of Translators

### Academic Advisor

**Dr. P. Kumar**
Joint Director (Syllabus),
TN SCERT, Chennai-6.

### Coordinators

**K. Chandrasekaran**
Lecturer, DIET, Chennai.

### Translators

#### History

**M.Sukanya,** B.T.Asst.
Govt. High School, Nerigam,
Krishnagiri Dist.

**V.Iyappa,** S.G.Asst.
P.U.P.S., Medumuthukota, Thally Block,
Krishnagiri Dist.

#### Geography

**V.Iyappa,** S.G.Asst.
P.U.P.S., Medumuthukota, Thally Block,
Krishnagiri Dist.

**M.Sukanya,** B.T.Asst.
Govt. High School, Nerigam,
Krishnagiri Dist.

**N.Saraswathy,** B.T.Asst.
Govt. High School, Venkatesapuram,
Krishnagiri Dist.

**T.Aruna,** B.T.Asst.
CHSS, Perambur,
Chennai Dist.

#### Civics

**Dr.M.Ethirajulu,** Asst. Professor,
S.C.E.R.T., Chennai -06

**V.Iyappa,** S.G.Asst.
P.U.P.S., Medumuthukota, Thally Block,
Krishnagiri Dist.

**M.Sukanya,** B.T.Asst.
Govt. High School, Nerigam,
Krishnagiri Dist.

**N.Chandrappa,** B.T.Asst.
GHSS, Machinayakanapalli,
Krishnagiri Dist.

**Jayapal,** B.T.Asst.
GHS, Dasarapalli Dhinna1,
Krishnagiri Dist.

#### Economics

**M.Sukanya,** B.T.Asst.
Govt. High School, Nerigam,
Krishnagiri Dist.

**N. Jayamani,** B.T.Asst.
Kesari Hr. Sec School, T-nagar,
Chennai Dist.

### Art and Design Team

#### Illustration

V. Vinoth kumar

#### Layout

Santhiyavu stephen
P. Prasanth
Ashok
Yuvaraj Ravi
V. Sridhar
Selvakumar Manickam
Daniel

#### In-House

QC - Rajesh Thangappan
- Jerald Wilson, Arun

#### Co-ordination

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.
Printed by offset at:



7th Std - Social Science Term III Eco Unit 1.indd 235
09-01-2020 16:13:48

Notes



7th Std - Social Science Term III Eco Unit 1.indd 236 09-01-2020 16:13:48